بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR
Qadian

www.akhbarbadrqadian.in

02 మే 2024 క్రీ, శ. 02 హిజ్రత్ 1403 హి, శ.
22 షవ్వాల్ 1445 హి,ఖ.

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి: 9
సంచిక : 18
వార్షిక చందా 600/-రూ॥

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اسۡتَجِيۡبُوۡا لِلّٰهِ وَلِلرَّسُوۡلِ اِذَا دَعَاكُمۡ لِمَا يُحۡيِيۡكُمۡ (سورۃ الانفال:25)

అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్ ప్రవక్త మిమ్ములను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుడు.
( అల్అన్ఫాల్: 25)

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰهُمَّ اَيِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِكۡ لَنَا فِيۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

**దేవుని గ్రంథము ద్వారా తెలియునదేమనగా శాంత స్వభావం, రిక్త స్వభావంతో వ్యవహరించువారే నిష్టాపరులు. వారు అహంకారముతో సంభాషించరు. చిన్న పిల్లలు పెద్దవారితో సంభాషించినట్లుగా వారు మర్యాదతో సంభాషించెదరు. మన విజయమునకు సోపానమగు అన్ని మార్గములను మనము ఎంచుకోవలెను.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

### నిరాడంబరం మరియు పేదరికపు జీవితంను జీవించుము :-

నిరాడంబరం మరియు పేదరికపు జీవనం జీవించాలనునది నిష్టాపరులకు ఒక నిబంధన గలదు. ధార్మికతలో ఇది ఒక భాగము. ఫలితముగా మనము దీని ద్వారనే కోపమును, అక్రమమైన వాటిని ఎదుర్కొనగలము. ప్రముఖ దైవజ్ఞానులు, సత్యవంతులు కూడ చివరి మరియు అంతిమ ఘట్టముగా కోపమును అణచివేసుకోవడంనే భావించుదురు. అహం, గర్వము వలన కోపము వస్తుంది. అదే విధముగా కొన్ని సార్లు కోపం వలన అహం గర్వము వస్తుంటాయి. ఎందుకనగా మానవుడు ఇతరులపై తనకు ప్రాధాన్యతను కల్పించుకున్నప్పుడే కోపం వస్తుంది. కావున నా జమాఅత్ సభ్యులు పరస్పరం ఒకరు మరొకరిని తక్కువ, ఎక్కువ చేసి చూసుకోవడంను లేదా ఇతరులపై తమకు ప్రాధాన్యతను కల్పించుకోవడంను లేదా ఇతరులను చులకనగా చూడడంను నేను ఇష్టపడను. ఎవరు గొప్పవారు, ఎవరు అధములు అనే విషయాన్ని దేవుడు ఎరుగును. ఇలాంటి ఆలోచనలు ఒక రకమైన కుంచిత భావాములనబడును. ఇలాంటి కుంచితభావములు ఒకవేళ ఎవరిలోనైన ఉన్నచో , అది విత్తనంగా పెరిగి వారి నాశనానికి కారణమగుననే భయం నాకు గలదు. కొందరు సంపన్నులతో ఎంతో వినయంగా వ్యవహరిస్తుంటారు. కాని వాస్తవానికి ఒక నిస్సహాయుడి విన్నపంను నిస్సహాయస్థితిలో వినువాడు, అతనికి మనస్సుతృప్తి కల్గించువాడు, అతని విన్నపంను గౌరవించువాడు, అతనికి బాధ కల్గించు ఏ పదమును ఉచ్చరించనివాడు అసలైన సంపన్నుడు. అల్లాహ్ తాలా ఇలా తెలిపెను. వలా తనాబజు బిల్ అల్ఖాబ్ బిఇసల్ ఇస్ముల్ ఫుసూఖూ బఅదల్ ఈమాని వమన్ లమ్ యతుబ్ ఫ ఉలాయిక హుముజ్వాలిమూన్ (అల్ హుజరాత్: 12) అనగా ఒకరు మరొకరి నామమును చెరచుచు పిలువరాదు. ఇలాంటి చర్య దుష్టత్వమనబడును. ఎవరైన ఇతరుల నామమును చెరుచుచు పిలిచినచో వారుకూడ అలా చెరుచుచు పిలువబడక ముందే చనిపోరు. కావున తమ సోదరులను చులకనగా చూడకుము. ఒకే సెలయేరు నుండి అందరు నీరు త్రాగవలసి యున్నప్పుడు ఎవరి అదృష్టంలో ఎక్కువ త్రాగుదురని వ్రాసి ఉందో ఎవరికి తెలుసు. గౌరవనీయులు, ఉత్తములు అనే బిరుదులు ప్రాపంచిక వ్యవహారముల వలన లభించవు. దేవుని దృష్టిలో నిష్టాపరుడే అసలైన గౌరవనీయుడు. ఇన్న అక్రమకుం ఇందల్లాహి అత్ఖాకుం ఇన్నల్లాహ అలీమున్ ఖబీర్. (అల్ హుజ్రాత్: 14)

### కుల విశిష్టత:-

నేడు ఉన్నటువంటి కులాలు ఏదేని సౌజన్యతకు నిదర్శనం కావు. అల్లాహ్ తాలా కేవలం గుర్తింపు కొరకు మాత్రమే ఈ కులాలను పుట్టించాడు. నేటి కాలంలో నాలుగు తరాలు గడిచిన తరువాత వారి అసలు కులం ఏమిటో గుర్తించలేక పోవుచున్నాము. నా దృష్టిలో కులానికి ఎలాంటి ప్రాధాన్యత లేదని అల్లాహ్ తాలా తేల్చి చెప్పిన తరువాత కూడా కులాల విషయంలో తగువులాడుకోవడం నిష్టాపరుని లక్షణం కాదు. నిజమైన కీర్తి ప్రతిష్టలకు మూలం నిష్టాపరతయే.

### నిష్టాపరులు ఎవరు?:-

దేవుని గ్రంథము ద్వారా తెలియునదేమనగా శాంత స్వభావం, రిక్త స్వభావంతో వ్యవహరించువారే నిష్టాపరులు. వారు అహంకారముతో సంభాషించరు. చిన్న పిల్లలు పెద్దవారితో సంభాషించినట్లుగా వారు మర్యాదతో సంభాషించెదరు. మన విజయమునకు సోపానమగు అన్ని మార్గములను మనము ఎంచుకోవలెను. అల్లాహ్ తాలా ఎవరికి భాకి లేడు. అతడు కేవలం ధార్మికతనే ఆశించుచున్నాడు. ధార్మికతను అనుసరించువారే ఉన్నత స్థాయికి చేరుకొందరు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంలు తమ వంశ పారపర్యము వలన గౌరమును పొందలేదు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తండ్రిగారైన అబ్దుల్లాహ్ అన్యారాధుడు కాడనే మా విశ్వాసం. అంత మాత్రమున వారు ప్రవక్తృత్వంను హుజూర్ (స)కు వారసత్వంగా ఇవ్వలేదు. ఇది కేవలం దైవానుగ్రహం మాత్రమే. వారి (స) స్వభావంలో ఉన్న సులక్షణాలు వారి(స)కి దైవానుగ్రహం లభించుటకు కారణముగా నిలిచెను. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం వారి(అ)లో ఉన్న సత్యత, ధార్మికత వలనే తమ (అ) కుమారుడిని బలి ఇచ్చుటకు వెనుకాడలేదు. స్వయంగా అగ్నికి ఆహుతి చేయబడిరి. మన ప్రియతమ నాయకుడు, దైవ సంభోదకుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛత, సవినయమును దర్శించుము. వారు (స) అన్ని రకాల చెడులను ఎదుర్కొనిరి. రకరకాల కష్టాలను, బాధలను అనుభవించిరి. ఈ స్వచ్ఛత, సవినయము వలనే అల్లాహ్ తాలా వారిపై అనుగ్రహమును చూపెను. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను.

అనగా అల్లాహ్, అతని దేవదూతలు నిశ్చయముగా సందేశహరునిపై దయానుగ్రహములు పంపుదురు. ఓ విశ్వాసులారా! మీరు కూడ అతనిపై దరూద్, శాంతిని తరుచుగా పంపుడు. (అహ్జాబ్ :57)

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 29-30)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

"నేను కూడ మూసా ప్రవక్త ఉత్తరాధికారి అయినా మసీహ్ నడవడికలోనే పంపబడ్డాను. ఏ విధముగానైతే హజ్రత్ ఈసా అలైహిస్సలాం దయ, కరుణ వంటి బోధనలను బోధించారో నేను కూడ దయ, కరుణ మరియు సంధి, సామరస్య ములతో కూడిన ఇస్లామీయ బోధనలతో ముహమ్మద్ (స) ప్రవక్త ఉత్తరాధికారిగా పంపబడ్డాను. అంతేగాకా ధార్మిక యుద్ధాలను రూపుమాపుటకు అవతరించాను. నేటి కాలపు ఖుర్ఆన్ కరీం బోధనలను వ్యాపింపజేయునట్టి కాలము.

**వ అన్ఫిఖూ ఫీ సబీలిల్లాహి వలా తుల్ఖూ బి అయిదీకుం ఇలా త్తహ్లుకతి** (బఖ్రహ్:196) అనగా అల్లాహ్ మార్గంలో ఖర్చుచేయుము. అంతేగాని మీ చేతులారా మిమ్ములను నాశనం చేసుకోనకుము. అల్లాహ్ అనుగ్రహించిన దానిలో నుండే అతని మార్గంలో ఖర్చు చేయకపోవడం అనేది తనను తాను నాశనం చేసుకోవడం అని అర్థం.

ఒకవేళ నీకు సగం ఖర్జూరమునే ఖర్చుచేయు స్థోమత ఉన్నచో దానినే ఖర్చు చేయుము. ఫలితముగా నరకం నుండి రక్షించబడుము. మరల హుజూర్ (స) ఇలా తెలిపారు. పిసినారి తనం నుండి దూరంగా ఉండుము. ఈ పిసినారి తనమే గత జాతులను నాశనం చేసింది.

వీరు అల్లాహ్ ప్రీతిని పొందడం కోసం, తమ సర్వంను త్యాగం చేయడం కోసం ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు. వారి త్యాగాలను కూడ అల్లాహ్ తాలా ప్రేమతో స్వీకరించాడు, వాటికి ప్రతిఫలములను అందించాడు. నేడు వారి వారసులు ఆయా ఫలములను అస్వాధిస్తున్నారు. కావున అట్టి పూర్వపు మహోన్నతుల మరియు అనుచరుల వారసులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, నేడు వారిపై కురుస్తున్న అల్లాహ్ అనుగ్రహాలు వారి పూర్వికుల త్యాగాల ఫలితమే.

కొన్ని సందర్భాలలో నగదు అవసరం ఉంటుంది. అనుకోకుండా ఎవరో ఒకరు వస్తారు. వారు డబ్బులను ఇచ్చివెళ్ళిపోతుంటారు. అప్పుడప్పుడు భోజనం తక్కువపడుతుంది. అలాంటప్పుడు ఇంట్లో ఉండగానే అల్లాహ్ తాలా ఎవరో ఒకరి ద్వారా భోజనాన్ని పంపిస్తాడు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సైమాన్ గారు తమ స్థోమతను మించి ఆర్థిక త్యాగాలు చేస్తుంటారు.

ఇప్పుడు వఖ్ఫేజదీద్ యొక్క నూతన సంవత్సరపు ప్రకటనతో పాటు ప్రపంచ దేశాల త్యాగాల పరిశీలనను మీ ముందు ప్రస్తావించుతాను. ఈ సాంప్రదాయం అనాధిగా కొనసాగుతూ వస్తున్నది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వఖ్ఫేజదీద్ యొక్క 66వ ఆర్థిక సంవత్సరం ముగిసిపోయి 67వ ఆర్థిక సంవ్సరతం ప్రారంభమైనది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అంతర్జాతీయ్య అహ్మదియ్య జమాఅత్ ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి 29 లక్షల 41 వేల ఫౌండ్ల ఆర్థిక త్యాగాలను సమర్పించినది. అనగా సుమారు 13 మిలియన్ ఫౌండ్లు. ఈ చందా గత సంవత్సరం కంటే 7 లక్షల 18 వేల ఫౌండ్ల కంటే అధికము.

భారతదేశపు మొదటి 10 రాష్ట్రాలను చూసినచో కేరళ, తమిళనాడు, జమ్ముకశ్మీర్, తెలంగాణ, కర్ణాటక, ఒడిసా, పంజాబ్, వెస్ట్ బెంగాల్, ఢిల్లి, మహారాష్ట్ర. వసూలు పరంగా జమాఅత్‌లను చూసినచో ప్రథమ స్థానంలో హైదరాబాద్ దక్కన్, కోయంబత్తూర్, ఖాదియాన్, కాలికట్, ముంజేరి, బెంగుళూర్, మేలపాలం, కలకత్తా, కరోలాయి, కేరంగ్.

**"సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 05 జనవరి 2024 ( 05 సులహ్ 1403) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం" ను (అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ పత్రిక సౌజన్యంతో బదర్ పత్రిక ప్రచురిస్తుంది.)**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا هَلْ اَدُلُّكُمْ عَلٰى تِجَارَةٍ تُنْجِيْكُمْ مِّنْ عَذَابٍ اَلِيْمٍ ۞ تُؤْمِنُوْنَ بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَتُجَاهِدُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ بِاَمْوَالِكُمْ وَاَنْفُسِكُمْ ۭ ذٰلِكُمْ خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۞ يَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ وَيُدْخِلْكُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ وَمَسٰكِنَ طَيِّبَةً فِيْ جَنّٰتِ عَدْنٍ ۭ ذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ۞ (الصف آیات 11 تا 13)

ఓ విశ్వాసులారా! మిమ్ములను ఒక బాధాకరమైన శిక్ష నుండి ముక్తి నిచ్చు వ్యాపారమును మీకు నేను తెలుపుదునా?. మీరు అల్లాహ్‌ను, అతని ప్రవక్తను విశ్వసింతురు. అల్లాహ్ మార్గము నందు తమ ఆస్తిపాస్తులు, తమ ప్రాణములతో యుద్ధము జేయుదురు. మీరు గుర్తెరిగినచో ఇది మీకు చాలా ఉత్తమమైనది. అతడు మీ పాపములను క్షమించును. తీరములలో పంటకాలువలు ప్రవహించు స్వర్గములలో సదావుండు స్వర్గములలోని పవిత్ర గృహములలో మిమ్ములను ప్రవేశింప జేయును. ఇది చాలా గొప్ప విజయము. (అస్సఫ్: 11-13)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఈ విధముగా ఇలా పేర్కొన్నారు. "నేను కూడ మూసా ప్రవక్త ఉత్తరాధికారి అయినా మసీహ్ నడవడికలోనే పంపబడ్డాను. ఏ విధముగానైతే హజ్రత్ ఈసా అలైహిస్సలాం దయ, కరుణ వంటి బోధనలను బోధించారో నేను కూడ దయ, కరుణ మరియు సంధి, సామరస్య ములతో కూడిన ఇస్లామీయ బోధనలతో ముహమ్మద్ (స) ప్రవక్త ఉత్తరాధికారిగా పంపబడ్డాను. అంతేగాకా ధార్మిక యుద్ధాలను రూపుమాపుటకు అవతరించాను. నేటి కాలపు ఖుర్ఆన్ కరీం బోధనలను వ్యాపింపజేయునట్టి కాలము. " **(అర్బయీన్, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పేజి 344)**

ఇది ఖడ్గపు జిహాద్ కాలము కాదు. కాని ఇస్లామీయ బోధనలను వ్యాపింప జేయుటకు కలంతో చేపట్టు జిహాద్ మరియు ప్రచారపు జిహాద్‌లను కొనసాగించాలి. ఇట్టి జిహాద్‌ను కొనసాగించుటకు ఏ విధముగానైతే ఇస్లాం ప్రారంభకాలంలో త్యాగాలను చేయవలసి వచ్చిందో అదే విధముగా నేడు ధన, మాన, ప్రాణ, అర్థికములను కూడ త్యాగము చేయవలసిన అవసరం ఉన్నది.

నేటి కాలంలో సంపన్నులుగా పరిగణించబడుటకు ప్రపంచంలో (ప్రతి ఒక్కరు ) తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలు ధార్మికతను మర్చిపోయారు. ప్రాపంచిక సాధనకై అమితమైన ఆసక్తిని పెంచుకుంటున్నారు. వ్యాపారములను వృద్ధి చేసుకోవడం, ప్రపంచిక విలాసాలను ఆస్వాధించుటకై ప్రాపంచికులు అన్ని హద్దులను దాటవేయుటకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు. అల్లాహ్ తెల్పినట్లుగా ఇలాంటి పరిస్థితులలో ధార్మిక ప్రచారం కోరకు చేయునట్టి త్యాగాలే అల్లాహ్ తాలా యొక్క సామీప్యతను మరియు సఫలీకృతములను పొందునట్టి వ్యాపారములు. ఈ వాస్తవములనే అల్లాహ్ తాలా నేను చదివి వినిపించిన ఈ సూక్తులలో ప్రస్తావించాడు. కావున, ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలమైనందున నేడు ఆర్థికపరమైన జిహాద్‌కు ఒక ప్రత్యేక గలదు. దీని వలన మనస్సు కూడ పరిశుభ్రమవుతుంది. అల్లాహ్ తాలా ప్రీతి మరియు అతని సామిప్యత లభిస్తుంది.

అల్లాహ్ తాలా ఖుర్ఆన్‌కరీంలో అనేక చోట్ల ఆర్థిక త్యాగాల ప్రాధాన్యతను గూర్చి ప్రస్తావించాడు. ఈ క్రమంలోనే ఒకచోట **వమాలకుం అల్లా తున్ఫిఖూ ఫీ సబీలిల్లాహి** (అల్ హదీద్:11) అనగా, మీకు ఏమైంది? మీరు అల్లాహ్ మార్గంలో ఎందుకు ఖర్చు చేయడం లేదు. సకలములన్నియు అల్లాహ్ అనుగ్రహంతోనే లభిస్తాయని అల్లాహ్ తాలాయే తెల్పుచున్నాడు. అతడే మీకు అనుగ్రహిస్తాడు, ఆపై మీకు ప్రతిఫలమును అందించుటకు అతని మార్గంలో ఖర్చుచేయమని ఆదేశిస్తున్నాడు. కావున ఒకవేళ విశ్వాసి అయినచో, అల్లాహ్‌పై నమ్మకం ఉన్నచో అతని మార్గంలో ఖర్చు చేయడమే అందుకు తగిన కృతజ్ఞత.

మరొక చోట హెచ్చరిస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. **వ అన్ఫిఖూ ఫీ సబీలిల్లాహి వలా తుల్ఖూ బి అయిదీకుం ఇలా త్తహ్లుకతి** (బఖ్రహ్:196) అనగా అల్లాహ్ మార్గంలో ఖర్చుచేయుము. అంతేగాని మీ చేతులారా మిమ్ములను నాశనం చేసుకోనకుము. అల్లాహ్ అనుగ్రహించిన దానిలో నుండే అతని మార్గంలో ఖర్చు చేయకపోవడం అనేది తనను తాను నాశనం చేసుకోవడం అని అర్థం.

నేటి ఈ ఆర్థిక జిహాద్‌యే మనోజిహాద్‌కు కారణమవుతుంది. మానవుడు తన అనేక ఆశలను, కోరికలను ప్రక్కనపెట్టి ధార్మిక అభివృద్ధి కొరకు త్యాగాలు చేస్తుంటాడు. దీనినే మనోజిహాద్ అని అంటారు. ఈ జిహాద్‌యే అల్లాహ్ తాలా అనుగ్రహాలను ఆకర్షిస్తూ వారిని మరియు వారి సంతానాన్ని అ సంఖ్యాకమైన అనుగ్రహాలకు అర్హులను చేస్తుంది. అల్లాహ్ తాలా ఎవరికి అప్పుగా ఉండడు. అందుకే ఇహపరలోకాలలో ప్రయోజనంను చేకూర్చునట్టి మరియు దైవ శిక్షనుండి కాపాడునట్టి వ్యాపారమును గూర్చిన సమాచారంను అందించాడు. ప్రాపంచిక వ్యాపారాలను చూసినచో అవి ప్రాపంచిక ప్రయోజనాల కోసమే ఉన్నాయి. కాని అల్లాహ్ తాలా తో చేయునట్టి వ్యాపారం ఇహపర రెండు లోకాల బహుమతులకు అర్హులను చేస్తుంది. అల్లాహ్ తాలా తెల్పినట్లుగా అల్లాహ్ ఎవరికి బాకి పడడు. సదుద్దేశంతో అతని మార్గంలో చేయునట్టి త్యాగంకు అతడు ఎన్నో రెట్లు అధికముగా అనుగ్రహిస్తాడు. అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో ఒక చోట ఇలా తెల్పినాడు. **వ మసలుల్లజీన యున్ఫిఖూన అమ్వాలహుం ముబ్తిఘాఅ మర్జాతిల్లాహి వ తస్బీతన్ మ్మిన్ అన్ఫుసిహిం కమసలి జన్నతిన్ బి రబ్వతిన్ అసాబహా వాబిలున్ ఫ ఆతత్ ఉకులహా జిఅఫయిని ఫ ఇన్ ల్లమ్ యుసిబ్హా వాబిలున్ ఫతల్లు వల్లాహు బిమా తఅమలూన బసీర్** (బఖరహ్:266) అనగా అల్లాహ్ ప్రీతిని కోరుచు, తమ ఆత్మలను శక్తి మంతములను చేసుకొనుటకు (తమ సంపదను) వినియోగించువారి స్థితి ఎత్తైన ప్రదేశము నందున్న ఉద్యానవనము వంటిది. ఆ తోటపై పెనువాన కురిసినప్పుడు అతి అధికాధి ఫలములను అందించెను. పెను వాన కాఅ మంచు కురిసినను చాలును. మీరు చేయునదంతయు అల్లాహ్ చూచును.

నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అహ్మదీయులే ధార్మికత కోసం చేయునట్టి ఆర్థిక త్యాగం యొక్క ప్రాధాన్యతను అర్థం చేసుకోగలరు. వీరు మంచు వలే కొద్ది కొద్ది ధనమును చెల్లించినా కూడ అల్లాహ్ తాలా దానికే అధికాధికముగా ఫలములను అందిస్తున్నాడు.

జమాఅత్ అభివృద్ధి కూడ ఇందుకు నిదర్శనం. పేదవారు చిన్న మొత్తంలో త్యాగం చేస్తుంటారు. అల్లాహ్ తాలా అసంఖ్యాకమైన ప్రతిఫలములను అందిస్తాడు. సాధారణముగా మనకు కనిపించునట్టి దృశ్యమేమనగా పేద అహ్మదీయులు మరియు తక్కువ జీవనోపాధి కల్గిన అహ్మదియులే ఎక్కువ త్యాగాలు చేస్తుంటారు. ఇందుకు చాలా ఉదాహరణలు ఉన్నాయి. నేను సమయానుకూలంగా ప్రస్తావిస్తుంటాను. నేడు కూడ ప్రస్తావించుతాను.

ఈ ఉదాహరణలు ద్వారా ఎక్కువ ఆధాయ వనరులు ఉన్నటువంటి అహ్మదీయులు తాము ఏ ప్రామాణిక స్థాయిలో త్యాగాలు చేస్తున్నారో అని ఆత్మ పరిశీలన చేసుకొనుటకు దోహద పడాలి. పేద అహ్మదీయులు తమ వైపు నుండి ఆర్థిక త్యాగం చేసినచో వారు తమ మనస్సు మరియు ప్రాణపు జిహాద్ చేస్తున్న వారిగా పరిగణించబడుతారు.

ఆఫ్రీకా ఖండములో, పాకిస్తాన్‌లో, భారతదేశంలోని అసంఖ్యాకమైన అహ్మదీయులు తమ ఒక సమయపు ఆకలిని చంపుకొని, భోజనాన్ని వదులుకొని త్యాగాలు చేస్తున్నారు. తమకు గాని తమ పిల్లలు గాని అనారోగ్యమునకు గురైనప్పుడు మందుల కోసం ఖర్చుచేయకుండా చందాలకు ప్రాధాన్యత నిస్తూ చెల్లిస్తున్నారు. అల్లాహ్ తాలా వారి అట్టి త్యాగాలకు ప్రతిఫలములను అందించకుండానే వదిలి వేయడు. కొన్ని సార్లుఎంత త్వరగా అల్లాహ్ తాలా తన అనుగ్రహాలకు వారసులను చేస్తాడనగా చాలా ఆశ్చర్యమేస్తుంది. పైగా అట్టి అనుగ్రహం వారి విశ్వాస పటిష్టతకు కారణమవుతుంది కూడ. కావున సదుద్దేశంతో చేసిన త్యాగానికి అల్లాహ్ తాలా ప్రతిఫలమును అందించడు అనే ఆలోచన ఏ బలహీన విశ్వాసపు అహ్మదీయుడి మనస్సులో కూడ ఎన్నడు కలుగకూడదు. అల్లాహ్ తాలా యొక్క ఖజానాలు అసంఖ్యాకములు. అతనికి మన కొన్ని పైసల అవసరం ఏ మాత్రం లేదు. అల్లాహ్ తాలా మన నుండి ఆర్జించే త్యాగాలు వాస్తవానికి, వాటి ద్వారా అతడు మనకు తన అధికాధి అనుగ్రహాలకు వారసులను చేయునట్టి అవకాశంను కల్పించుతాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌లో ఇట్టి త్యాగపు స్ఫూర్తిని కల్పించారు. కావున హుజూర్ (అ) కాలం నుండి నేటి వరకు మనం అట్టి దృశ్యాలను చూస్తున్నాము. జమాఅత్ సభ్యులు తమ అవసరాలను ప్రక్కన పెట్టి జమాఅత్ అవసరాల కోసం తమ త్యాగాలను సమర్పించుతారు. అభివృద్ధి సాధించునట్టి జాతుల విధానం కూడ ఇదే. వీటి వలనే అల్లాహ్ తాలా వారిపై తమ అనుగ్రహాలను కురిపిస్తాడు. ఈ జమాఅత్‌ను విశ్వసించువారు, ఇట్టి ఆవశ్యకతను గూర్చి అవగాహనను కల్గియున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనం కూడ గలదు. " నరకం నుండి కాపాడబడుటకు సగం ఖర్జూరమును వెచ్చించు సామర్థ్యమున్నను వెచ్చించుము ." **(సహీ బుఖారి, కితాబు జ్జకాత్, బాబ్ ఇత్తఖున్నారు వలౌ బిషఖ్ఖిన్ తమ్రతిన్, హదీస్ 1417)**

ఒకవేళ నీకు సగం ఖర్జూరమునే ఖర్చుచేయు స్థోమత ఉన్నచో దానినే ఖర్చు చేయుము. ఫలితముగా నరకం నుండి రక్షించబడుము. మరల హుజూర్ (స) ఇలా తెలిపారు. పిసినారి తనం నుండి దూరంగా ఉండుము. ఈ పిసినారి తనమే గత జాతులను నాశనం చేసింది.

**(సునన్ అబీ దావూద్, కితాబు జ్జకాత్, బాబ్ ఫి షహ్హ్ హదీస్ 1698)**

అనుచరుల త్యాగ స్ఫూర్తి ఎలా ఉండేదనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడు ఎలాంటి ఆర్థిక ప్రకటనను వెలువరించిన కూడ మేము బాజార్‌కు వెళ్ళేవారము, కూలి పని చేసేవారము, ఏ చిన్నపాటి కూలి పని దొరికిన కూడ ఆ పని చేసి వచ్చిన డబ్బును తీసుకవచ్చిఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో అప్పగించేవారు. **(సహీ బుఖారి, కితాబు జ్జకాత్, బాబ్ ఇత్తఖున్నారలతి వలౌ బిషఖ్ఖిన్ తమ్రతిన్, హదీస్ 1416)**

ఇలాంటి త్యాగాలను చేయువారినే అల్లాహ్ తాలా హుజూర్ (స) గారి సత్యదాసునికి కూడ అనుగ్రహించాడు. ఇందుకు చెందిన అసంఖ్యాకమైన ఉదాహరణలు కూడ ఉన్నాయి. వారు ఆశ్చర్యచకితులను చేయునట్టి త్యాగాలు చేసినట్లుగా చరిత్రలో ఇలాంటి సోదరుల ప్రస్తావన కూడ మనకు లభిస్తుంది. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ వారిని గూర్చి ప్రస్తావించారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. "నేను మన జమాఅత్ సభ్యుల అభిమానం మరియు స్వచ్ఛతను చూసి ఆశ్చర్యపోతున్నాను. వారిలో చాలా తక్కువ ఆధాయం ఉన్నటు వంటి సభ్యులు ఉదా॥ మియాం జమాలొద్దీన్ మరియు ఖైరొద్దీన్ మరియు ఇమామొద్దీన్ కశ్మీర్‌లు మా గ్రామానికి సమీపంలో నివసిస్తున్నారు. ఈ ముగ్గురు సోదరులు చాలా పేదవారు. బహుశా వారు ప్రతి రోజు 3 అణాలు లేదా 4 అణాలు కూలిద్వారా సంపాదిస్తుండవచ్చును. అయినా కూడ ఎంతో ఉత్సాహంతో క్రమం తప్పకుండా నెలవారి చందా (చందా ఆమ్ )ను చెల్లిస్తు వస్తున్నారు. వారి మిత్రులు మియాం అబ్దుల్ అజీజ్ కర్మచారి గారి స్వచ్ఛతను చూసినచో నాకు ఇంకా ఆశ్చర్యమేస్తుంది. అతనికి సరిగా ఆధాయమే లేకున్న కూడ ఒకరోజు వచ్చి 100 రూపాయలను అందిస్తూ "అల్లాహ్ మార్గంలో ఖర్చుకావాలని నేను కోరుకుంటున్నాను" అని విన్నవించుకున్నాడు. ఆ 100 రూపాయలను ఆ పేద మిత్రుడు బహుశా ఎన్నో సంవత్సరాలుగా ప్రోగు చేసి ఉండవచ్చును. కాని దైవాభిమానపు ఉత్సాహం దైవ మార్గంలో ఖర్చుచేయాలని ప్రోత్సహించింది. "

**(అంజామే ఆథమ్ సంచిక అనుబంధం, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పేజి 313-314, అనుబంధం)**

మొత్తానికి జమాఅత్ చరిత్రను చూసినచో ఇలాంటి త్యాగాలు చేసిన వారి పేర్లు భద్రపర్చబడి ఉన్నాయి. వాస్తవానికి వారు తక్కువ స్థాయిలో త్యాగాలు చేసిన వారైనను లేదా ఎక్కువ స్థాయిలో త్యాగాలు చేసిన వారైనను వీరందరు అల్లాహ్ ప్రీతిని పొందుటకు ఒక ప్రత్యేక ఉత్సాహంను కల్గియుండేవారు. కావున వారి పేర్లను మసీహ్ మౌవూద్ (అ) గారి లక్ష్యసాధనకు సహాయకులుగా పొందు పర్చబడ్డాయి. చరిత్రను భద్రపర్చడం జరిగింది. మరొక మహోన్నతుని గూర్చి కూడ ప్రస్తావించెదను. వీరు అంగవైకల్యము మరియు పేదరికాన్ని కల్గియున్నారు. వీరి పేరు హాఫిజ్ మొహినొద్దీన్ సాహెబ్. జమాఅత్‌కు సేవ చేయాలని, అందుకోసం త్యాగాలు చేయాలనే ఉత్సాహం వీరి స్వభావంలోనే చాలా ఉన్నది. నిజానికి వారు

చాలా క్లిష్ట పరిస్థితులలో జీవితంను కొనసాగిస్తున్నారు. అంగవైకల్యము వలన వారికి ఎవరు కూడ పని ఇచ్చేవారు కాదు. ప్రజలు వారిని హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి పూర్వపు సేవకుడిగా భావించి కొంత నగదును బహుమానంగా ఇచ్చేవారు. కాని హాఫిజ్ గారు మాత్రం వారికి లభించునట్టి బహుమానపు నగదును తమ వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేయకుండా, ఆ నగదును జమాఅత్ అవసరాల కోసం ఖర్చుచేయడానికై హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిధిలో సమర్పించేవారు. హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ప్రకటించిన చందా ప్రకటనలన్నింటిలో వారు ఏ ఒక్క దానిని వదలకుండా పాల్గొన్నారు. ఒక్క పైసా చందా చెల్లించి అయినా అందులో తప్పకుండా పాల్గొనేవారు. ఆ కాలపు ఒక పైసాను నేటి ఒక పెన్ని (బ్రిటన్ కరెన్సి) కి సమానంగా భావించుకోవచ్చును. మొత్తానికి తప్పకుండా భాగస్వామి అయ్యేవారు. ఈ సాధారణ త్యాగం వారి పరిస్థితుల దృష్ట్యా ఒక అసాధారణమైన త్యాగముగా చెప్పుకోవచ్చును. కొన్ని సందర్భాలలో హాఫిజ్ సాహెబ్ ఉపవాసం ఉండి కూడ జమాఅత్‌కు చందా చెల్లించేవారు. **(అస్‌హాబే అహ్మద్ సంపుటి 13, పేజి 293)**

వీరు అల్లాహ్ ప్రీతిని పొందడం కోసం, తమ సర్వంను త్యాగం చేయడం కోసం ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు. వారి త్యాగాలను కూడ అల్లాహ్ తాలా ప్రేమతో స్వీకరించాడు, వాటికి ప్రతిఫలములను అందించాడు. నేడు వారి వారసులు ఆయా ఫలములను అస్వాధిస్తున్నారు. కావున అట్టి పూర్వపు మహొన్నతుల మరియు అనుచరుల వారసులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, నేడు వారిపై కురుస్తున్న అల్లాహ్ అనుగ్రహాలు వారి పూర్వికుల త్యాగాల ఫలితమే.

అల్లాహ్ ఎవరినైతే సంపన్నులుగా చేసినాడో వారు కూడ " జమాఅత్ సేవ కోసం, హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యసాధనను ముందుకు తీసుకపోవడం కోసం వారు వారి పూర్వికుల వలే ఉత్సాహంతో త్యాగాలు చేస్తున్నారా? లేదా? అని ఆత్మ పరిశీలన చేసుకోవాలి. నేటికి అహ్మదియ్య జమాఅత్‌లో అధిక సంఖ్యలో ఉన్న పేదవారే ఉన్నతమైన ప్రామాణికాలతో కూడిన త్యాగాలు చేస్తున్నారు. కావున జమాఅత్ సభ్యులలో అత్యధిక ఆధాయ వనరులుఉన్నవారు తమను తాము పరిశీలించుకోవాలి. అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్తలు స్వచ్ఛతతో కూడిన త్యాగాలనే స్వీకరిస్తారు. ఈ విషయాన్నే ఒకానోక సందర్భములో ఆ౦ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. " నేడు ఒక దిర్హం ఒక లక్ష దిర్హంపై ఆధిక్యతను చాటుకున్నది. " ఒకరు ఒకే ఒక దిర్హంను త్యాగం చేశారు. మరొకరి వద్ద అసంఖ్యాకమైన సంపద, ఆస్తి పాస్తులు ఉన్నాయి. అయినా కూడ అతడు వాటిలో నుండి ఒక లక్ష దిర్హములనే త్యాగం చేశాడు.

**(సునన్ నిసాయి, కితాబు జ్జకాత్, బాబ్ జహదుల్ మఖల్, హదీస్ 2528)**

చూడడానికి ఈ లక్ష దిర్హములు చాలా పెద్దమొత్తముగా కనిపిస్తుంది. కాని అల్లాహ్ తాలా దృష్టిలో ఆ పేదవారి త్యాగస్ఫూర్తి ముందు ఆ లక్ష దిర్హముల త్యాగంనకు ఎలాంటి ప్రాధాన్యత లేకుండెను. కావున (గుర్తుంచుకోవలసినదేమనగా) అల్లాహ్ దృష్టిలో త్యాగ ప్రామాణిక స్ఫూర్తికి మరియు నిష్పత్తికే ప్రాధాన్యత ఉంటుంది తప్ప మొతాదుకు కాదు.

కొంత మంది " జమాఅత్ పేదల నుండి చందాలను సేకరిస్తుందని" అంటూ ఉంటారు. మరి కొందరు నాకు కూడ కొన్ని సార్లు ఇలా లేఖలు వ్రాస్తుంటారు. ఇది సరైన పద్ధతి కాదు. నిజానికి ఇలాంటి వారు తమ మనస్సుల ఒక రకమైన ఈర్ష్యను కల్గియుంటారు. వారికి తమ ప్రాపాంచిక ప్రాధాన్యతలు ఉన్నాయి మరియు తమ కోరికలను నెరవేర్చుకోవడం కోసం ఇలా ఇతరుల పేర్లు తీసుకుంటూ ఉంటారు.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ సభ్యులలో అధికులు నేడు త్యాగాలు చేస్తున్నారు. ఆ౦ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల (రిజ్వానుల్లాహ్) త్యాగాలను దృష్టియందుంచుకొని స్వయముగా త్యాగాలు చేయుటకు సిద్ధముగా ఉన్నారు. చెప్పక ముందే త్యాగాలు చేస్తుంటారు. హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో స్వచ్ఛస్వభావికుల త్యాగాలను ఆదర్శముగా తీసుకొని నేడు కూడ అలాంటి త్యాగాలు చేయుచున్న ఉదాహరణలు మనకు కనిపిస్తున్నాయి. నేను ముందుగా తెల్పినట్లుగా నివేధికలలో ప్రస్తావించడం జరుగుతుంది. వాటిని నేను ప్రస్తావించుతాను. అబ్బురపర్చే విధముగా ఆర్థిక పరమైన త్యాగాలు చేస్తుంటారు. ఆఫ్రీకా ఖండం వంటి సుదూర దేశాలలో ఉండే స్వచ్ఛస్వభావికులు కూడ ప్రపంచంలో ఇస్లాంను విస్తరింపజేయుటకు మరియు ఇస్లాం విజయకేతనం కోసం హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి సహాయకులుగా, సేవకులుగా పరిగణించబడాలని కోరుకుంటున్నారు. ఈ ప్రజలు హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఇట్టి ఉపదేశాలను తమ దృష్టియందుంచుకొని త్యాగాలు చేస్తుంటారు. ఆయా ఉపదేశాలలో హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " ధనమును ప్రేమించడం మరియు అల్లాహ్‌ను ప్రేమించడం మీకు ఏ మాత్రం తగదు. కేవలం ఒకరినే ప్రేమించవచ్చును. కావున అల్లాహ్‌ను ప్రేమించు వారే అదృష్టవంతులు. ఒకవేళ మీలో ఎవరైన అల్లాహ్‌ను ప్రేమిస్తూ అతని మార్గంలో ధనమును ఖర్చు చేసినచో అతని ధనములో ఇతరుల కంటే ఎక్కువ శుభములు మరియు సంవృద్ధి లభిస్తుందని నేను ఖచ్చితముగా నమ్ముతాను. ఎందుకనగా ధనము స్వయముగా రాదు. అల్లాహ్ సంకల్పంతోనే వస్తుంది. కావున ఎవరైతే అల్లాహ్ కొరకు తన ధనపు కొంత భాగాన్ని వదులుకుంటాడో అతడు తప్పకుండా దానిని తిరిగి పొందుతాడు. "**(మజ్మూఅ ఇష్తిహారాత్, సంపుటి 3 పేజి 497)**

ఇది హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశం. నేడు కూడ మనం అట్టి విశ్వాస దృశ్యాలను అనగా ప్రజలు ఏ విధముగా దైవ మార్గంలో ఖర్చుచేశారు? మరల వెంటనే అల్లాహ్ తాలా వారికి ఏ విధముగా అనుగ్రహించాడు అనే దృశ్యాలను చూస్తూనే ఉంటాము. ఒకే చోట, ఒకే పరిసర ప్రాంతంలో పని చేస్తుంటారు. కాని అహ్మదీయుల సంపదలో అల్లాహ్ తాలా సంవృద్ధిని అనుగ్రహిస్తుంటాడు. ఇతరులకు మాత్రం ఆ సంవృద్ధి లభించదు. ఇలాంటి అద్భుత దృశ్యాలు అహ్మదీయుల విశ్వాస పటిష్టతకు కారణమవుతాయి. నేను ముందుగా తెల్పినట్లుగా అలాంటి స్వచ్ఛ స్వభావులలో కొందరి ఉదాహరణలను నేను మీ ముందు ప్రస్తావించుతాను.

రిపబ్లిక్ ఆఫ్ సెంటర్ ఆఫ్రీకాలో ఉదంబాల అనే ఒక ప్రాంతం ఉన్నది. ఆ ప్రాంతంలో ఈసా పేరు గల ఒక నూతన అహ్మదియ మిత్రుడున్నాడు. ఇలా తెలిపాడు. నేను 9 నెలలకు పూర్వము బైఅత్ చేశాను. 2016 నుండి నా వద్ద ఒక ప్లాట్ ఉన్నది. దానిని నేను గృహనిర్మాణం కోసం కొనుగోలు చేశాను. కాని ఇంటినిర్మాణం కోసం నగదు ప్రోగు చేయలేక పోయాను. జమాఅత్‌లో నేను చేరిపోయాను. చందాల శుభములనుగూర్చి, ప్రాధాన్యతలను గూర్చి వింటూ వస్తున్నాను. అల్లాహ్ మార్గంలో సాధ్యమైనంత మేరకు కొద్ది మొత్తంలో చందాను చెల్లిస్తూ వచ్చాను. ఫలితముగా అల్లాహ్ తాలా అన్ని పనులను సులభతరం చేస్తాడని మరియు ధనములో, సంతానంలో సంవృద్ధిని కల్గిస్తాడని కూడ వింటూ వచ్చాను. మొత్తానికి నాకు ఒక ఆలోచన వచ్చింది. మేము అహ్మదీయేత ముసల్మానులుగా ఉన్నప్పుడు ఒక్కసారిగా కూడ చందాను చెల్లించలేదు. పైగా చందాల ప్రాధాన్యతను గూర్చి ఎవరు కూడ మాకు తెలుపలేదు. కాని ఇప్పుడు తెల్పుచున్నారు. నూతన అహ్మదీయులకు సాధారణముగా తహ్‌రీకే జదీద్ మరియు వఖ్ఫే జదీద్ చందాల ప్రాధాన్యతలను గూర్చియే తెలియజేస్తుంటారు. నాకు కూడ తెలియజేయడం జరిగింది. కావున నేను కూడ వఖ్ఫే జదీద్‌లో 1500ల సీఫాలను చందాగా చెల్లించాను. అందుకు అల్లాహ్ తాలా అట్టి ప్రతిఫలమును ఈ విధముగా అనుగ్రహించాడు. ఒక మిత్రుడు నా ఇంటి నిర్మాణం కోసం 10వేల ఇటుకలను పంపిస్తానని చెప్పాడు. ఆ తరువాత అతడు ఇటుకలను కూడ పంపించాడు. అతడే స్వయముగా తయారు చేసి పంపించాడు. అక్కడ స్వయముగా తయారు చేసుకుంటారు. సిమెంట్‌తో బ్లాక్‌లు చేస్తారు. అలా మొత్తానికి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. నిజానికి చాలా సంవత్సరాల నుండి ఎదురు చూసేవాడిని. మొత్తానికి ఇంటి నిర్మాణం పూర్తి అయ్యింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే ఇంటినిర్మాణం జరిగిందని నాకు నమ్మకం కల్గింది. నిజానికి నాకు ఇంటినిర్మాణ సామర్థ్యం లేకుండెను. నేను నిర్మించుకునే వాడిని కూడ కాదు.

పూర్వపు రష్యాలోని ఒక రాష్ట్రమైన ఖజకిస్తాన్‌లో దావరైన్ సాహెబ్ అనే ఒక మిత్రుడు ఉన్నాడు. వారు ఇలా తెలిపారు. కొన్ని రోజుల క్రితం నాకు ముఅల్లిమ్ గారి నుండి " ఈ సంవత్సరం మీ భార్య గారి వఖ్ఫే జదీద్ చందా చాలా తక్కువగా ఉన్నది. లిస్ట్‌లో చివరిలో ఉన్నది. ఒకవేళ సాధ్యమైనచో మీరు తక్కువలో తక్కువగా 5000 తంగేను చందాగా చెల్లించండి" అని ఒక సందేశం అందినది. అప్పుడు నేను " ప్రస్తుతం నాభార్య గర్భవతిగా ఉన్నది. పైగా ఆపరేషన్ సమయం కూడ దగ్గరిలో ఉన్నది. కావున నేను 15000ల తంగేలను చందాగా చెల్లించినచో బాగుంటుంది" అని ఆలోచించాను. ఆ తరువాత నేను నగదును పంపించిన వెంటనే సుమారుగా 20 నిమిషాల తరువాత " నిజానికి నేను ఒక అనాధను పెంచుకుంటున్నాను. పైగా నాకు పిల్లలు కూడ ఎక్కువగానే ఉన్నారు. కావున అక్కడి ప్రభుత్వం నాకు ఒక లక్ష తంగేలను ప్రోత్సహాకంగా అందించాలని నిర్ణయించుకున్నట్లుగా " నాకు స్కూల్ నుండి సమాచారం అందినది. అలా ఆ ఘటన అల్లాహ్ తాలా నాకు వెంటనే అనుగ్రహించాడనడానికి, నా విశ్వాస పటిష్టతకు

కారణమైనది.

అదే విధముగా ఖర్గజిస్తాన్ అనబడే మరొక రాష్ట్రము కూడ గలదు. ఆ ప్రాంతంలో ఉర్మత్ సాహెబ్ అనే ఒక మిత్రుడు ఉన్నాడు. వీరు బంగారు ఖనిజంలో పని చేస్తుంటారు. ప్రతి 6 నెలలకు ఒకసారి చందా చెల్లిస్తుంటారు. గత సంవత్సరం వారు తమ రెండవ అర్ధ సంవత్సర చందాను చెల్లించనప్పుడు వారు చందా నిబంధన కంటే 6వేల ఖర్గజిస్తాన్ సుమ్‌లను (వారి కరెన్సి) చెల్లించారు. అందుకు కారణం అడుగగా " ప్రపంచం మొత్తం అధికధరల భారంను ఎదుర్కొంటుంది. అందువలన జమాఅత్ ఖర్చులు కూడ పెరిగి ఉండవచ్చును. అందుకే నేను షరఅ కంటే అధికముగా నా చందాను చెల్లించాను" అని తెలిపారు. ఈ సంవత్సరం కూడ వారు మొదటి అర్థ సంవత్సరపు చందాను చెల్లించినప్పుడు మరల 6వేల సుమ్‌ల చందాను అధికముగా చెల్లించారు. ఈ విధముగా వారు సుమారు 40% కంటే ఎక్కువగా చందాను చెల్లించారు. ఇది అల్లాహ్ తాలా అభీష్టమును మరియు ప్రీతిని పొందు నట్టి వారి ఉదాహరణ. ఎవరు కూడ వారికి ఇలా చేయమని చెప్పలేదు. కాని అవసరాలను దృష్టియందుంచుకొని వారే స్వయముగా అధికముగా చెల్లించుటకు ప్రయత్నించారు.

ఎందుకు చందాలు అడుగుతున్నారు? అని ప్రజలు ప్రశ్నిస్తుంటారు. మేము వారిని అడుగడం లేదు. మేము అల్లాహ్ తాలా యొక్క సందేశాన్ని అనగా అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయండి అనే సందేశాన్ని మాత్రమే వారి వరకు చేరవేస్తాము.

ఫల్‌ఫయిన్ అనే మరొక సుదూర దేశం గలదు. అక్కడి ముబల్లిఘ్ గారు ఇలా తెలిపారు. ఖుద్దాముల్ అహ్మదియ్య సదర్ గారు ఇలా తెలిపారు. నేను వాగ్దానం ప్రకారం వఖ్ఫేజదీద్ చందాను చెల్లించాను. మరోవైపు ఆర్థిక సంవత్సరం ముగిసిపోతున్నది. కావున వాగ్దానం కంటే అధికముగా చెల్లించినచో బాగుండును అనే ఆలోచన మనస్సులో కల్గింది. కావున నేను నా శ్రీ॥ శే॥ తండ్రి, తల్లి మరియు మామ గార్ల పేరుమీద 1000 పేసోలను వఖ్ఫే జదీద్ చందాగా చెల్లించాను. ఆ రోజులలో నేను ప్రాంతీయ మున్సిపాలిటిలో రిస్క్ రెడ్యుక్షన్ మేనజర్‌గా కాంట్రకర్ ఉద్యోగిగా పని చేస్తున్నాను. నూతన సంవత్సర సెలవుల తరువాత నేను పనికి వెళ్ళగానే ప్రాంతీయ మేయర్ గారు నా ఉద్యోగాన్ని శాశ్విత ఉద్యోగంగా చేశారు. ఆపై నా జీతాన్ని కూడ రెట్టింపు చేశారు. నిజానికి నేను గత నాలుగు సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఉద్యోగిగానే పని చేస్తున్నాను. పదే పదే ధరఖాస్తూ చేసుకున్న కూడ నా ఉద్యోగం పర్మినెంట్ కాలేదు. ఇప్పుడు వారు ఇలా తెలుపుచున్నారు. నేను చేసిన ఆ త్యాగానికి ఇది ప్రతిఫలము అని మరియు మన ఊహకు అందని మార్గాల ద్వారా అల్లాహ్ తాలా మనకు అనుగ్రహిస్తాడు అనే నమ్మకం నాకు కల్గింది.

కేమ్రూన్‌కూడ ఆఫ్రికాకు చెందిన ఒక దేశం. అక్కడి మురబ్బి గారు ఇలా తెలిపారు. యూసూఫ్ సాహెబ్ అనబడే ఒక యువకుడు ఉన్నాడు. అతడు అహ్మదియ్యత్‌ను స్వీకరించాడు. చాలా పేదవాడు. మోటర్‌సైకిల్ పై ప్రయాణికులను తీసుకవెళుతుంటాడు, తీసుకవస్తుంటాడు. ముహమ్మద్ యూసూఫ్ గారు ఇలా తెలిపారు. నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించిన నాటి నుండి మురబ్బి గారు సూచించిన మేరకు కొద్ది మొత్తంలో చందా చెల్లిస్తూ వచ్చాను. ఫలితముగా నా పరిస్థితులు కూడ మారుతూ వచ్చాయి. నా మనస్సు పూర్తి సంతృప్తితో నిండి యున్నది. నా జీవితంలో ప్రతిదీ సులువుగావించబడింది. మనస్సుతృప్తియే అసలైనది. మరల ఇలా తెలిపారు. చందా చెల్లించడం వలన మనకు మనశ్శాంతి లభించసాగింది. కావున కేవలం ఒక వఖ్ఫే జదీద్ చందాయే కాకుండా మిగిలిన ముఖ్యమైన చందాలన్నింటిని కూడ చెల్లించాలని నేను నిశ్చయించుకున్నాను. ఎందుకనగా వాటి ద్వారనే నాకు మరియు నా కుటుంబసభ్యులకు శుభములు కల్గుతున్నాయి. ఇవన్నియు ఇమాం మహ్ది శుభములు. నాకు ఆధ్యాత్మికపరమైన ప్రశాంతత కూడ లభించసాగింది. నేను చాలా సంతోషంగా, సంతృప్తిగా ఉన్నాను. ఈ విధముగా అల్లాహ్ తాలా సహాయ సహకారాలను అందిస్తాడు.

తంజానియా అనేది తూర్పు ఆఫ్రీకాకు చెందిన ఒక దేశం. రువుమా అనే ఒక రీజన్‌లో మలావే సాహెబ్ అనే ఒక యువకుడు ఉన్నాడు. అతడు ఇలా తెలిపాడు. నా యవస్సు 27 సంవత్సరాలు. నేను చందాల అనేక శుభములను చూశాను. వ్యవసాయం చేస్తాను. మరల ఇలా తెలిపాడు. ఈ సంవత్సరం వఖ్ఫే జదీద్ చందాను చెల్లించాలనే సంకల్పంతో నేను నా పంటను సంబంధించ వ్యవసాయ శాఖకు త్వరగా అప్పగించాను. వచ్చిన పంట మొత్తాన్ని ప్రభుత్వానికి విక్రయించాను. మరల ఇలా తెలిపారు. ఒకవేళ నేను మరికొన్ని రోజులు వేచి యున్నచో బహుశా నా పంటకు ఇప్పటికంటే ఎక్కువ ధర లభించేది. కాని నేను అలా చేసినచో చందాను చెల్లించలేను. సమయం గడిచిపోయింది. మరల ఇలా తెలిపారు. నేను ఒకరోజు సంబంధిత శాఖను సంప్రదించగా ఆ రోజులలో రైతులకు లభించే పంట ధర కంటే ఎక్కువ ధర నాకు లభించినదని, దానినే నేను వఖ్ఫేజదీద్ చందాగా చెల్లించాను అని తెలిసింది. ఆ శాఖాధికారులు నాతో ఇలా అన్నారు. ప్రజలు అధిక ధరల కోసం తమ పంటలను దాచుకుంటారు. ధరలను పెరిగిన తరువాత విక్రయిస్తుంటారు. కాని నీకు మాత్రం నీ విధేయతకు బహుమానం లభించింది. మరల ఇలా తెలిపారు. నా సంకల్పానికి ప్రతిఫలమును అల్లాహ్ తాలా ఈ విధముగా అనుగ్రహించాడని, తద్వారా నేను అతని మార్గంలో చందాను చెల్లించగలిగానని నేను అర్థం చేసుకున్నాను.

ఖర్గజిస్తాన్‌కు చెందిన మరొక మిత్రుడు రొజామమాత్ గారు వఖ్ఫే జదీద్ చందాను గూర్చి ఈ విధముగా తెలిపారు. ఇది చాలా ప్రాధాన్యత గల చందా. దీని వలనే నా గుర్తింపు లభించిన ఘటన ఆసక్తి కరముగా ఉన్నది. నాకు గుర్తున్న విషయమేమనగా, నాకు అహ్మదియ్యత్‌ను గూర్చి తెలిసిన తరువాత నేను " జమాఅత్ మొత్తం ఖర్చులను ఎవరు చెల్లిస్తున్నారు? అని ముబల్లిఘ్ గారిని అడిగాను. వారు నాకు జమాఅత్ ఏం పని చేస్తున్నది?, ఖిలాఫత్ వ్యవస్థ, మరల వివిధ రకాల చందాలు, వఖ్ఫే జదీద్ మరియు ఇతర ఆర్థిక పరమైన త్యాగపూరిత చందాలను గూర్చి వివరముగా తెలియజేశారు. వాటిని గూర్చి తెలియజేశారు. మరల వారు ఇలా తెలిపారు. ఇంతకు ముందు ఎన్నడు కూడ నేను ఇలాంటి ఆర్థికపరమైన వ్యవస్థలను గూర్చి వినలేదు, చూడలేదు. నేను మొదటిసారిగా వ్యవస్థలను గూర్చి విన్నాను. ఆ తరువాత నేను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారి కాలంలో బైఅత్ చేసిన తరువాత ప్రతి నెల చందా చెల్లించడను ప్రారంభించాను. ఈ క్రమంలో ఇన్ని సంవత్సరాల జీవితంలో చందాల అసంఖ్యాకమైన శుభములను చూశాను. జమాఅత్‌లో చేరడానికి ముందు నేను నా కుటుంబసభ్యులతో అద్దె ఇంట్లో నివాసం ఉండేవాడిని. మేము చాలా కష్టముగా జీవితాన్ని గడిపేవారము. అనేక చోట్ల పనులు చేసేవారము. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండేవి. ఎలాంటి ఆస్తులు ఉండేవి కావు, ఎలాంటి ఖచ్చితమైన ఆధాయం ఉండేది కాదు. చందాల శుభముల వలన అల్‌హందులిల్లాహ్ ఇప్పుడు మేము ఒక ఇంటిని నిర్మించుకున్నాము. ప్రస్తుతం ఒక నిర్దిష్టమైన ఆధాయ వనరు ఉన్నది. పని కూడ కష్టమైనది కాదు. జీతం కూడ చాలా ఎక్కువ. వీటన్నింటిని అల్లాహ్ తాలా నాకు చందాల ఫలితముగా అనుగ్రహించాడు.

పశ్చిమా ఆఫ్రీకాకు చెందిన మరొక దేశం పేరు టోగో. అక్కడి ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు ఇలా తెలిపారు. ఒక అహ్మదియ్య మహిళ వద్ద వఖ్ఫే జదీద్ చందా చెల్లించుటకు నగదు లేకుండెను. ఆమే తన ఇంటి అవసరాల కోసం కొన్ని కూరగాయలను పండిస్తుండేది. కావున ఆమే తన కూరగాయలను సంతలో విక్రయించి ఆమే తన అల్లాహ్‌తో చేసిన వాగ్దానంను నెరవేర్చింది. వఖ్ఫేజదీద్ చందాను చెల్లించినది. చాలా సాధారణమైన విషయం ఇది. కాని ఉదాహరణల పరంగా చూసినచో అనుచరులు పనులకు వెళ్ళి వచ్చిన డబ్బును లేదా హాఫిజ్ గారు తమకు వచ్చిన బహుమతులను చందాగా చెల్లించిన వాటిని పోలి ఉన్నది.

అదే విధముగా హంజా సాహెబ్ అనే మరొక వ్యక్తి వద్ద కూడ చందా చెల్లించుటకు డబ్బులు లేకుండెను. వారి వద్ద కొన్ని కోళ్ళు ఉన్నాయి. వాటిని వారు విక్రయించి వచ్చిన డబ్బుతో చందా చెల్లించారు. వీరు పేదప్రజలు. అయినా కూడ అల్లాహ్ ప్రీతి కొరకు చందాలను చెల్లిస్తుంటారు. ఇలాంటి వారే మన పూర్వికుల విధానాలను పునారవృత్తం చేస్తున్నారు.

ఇండోనేషియాకు చెందిన ఒక మిత్రుడు ఈమాన్ హిదాయత్ గారు ఇలా

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

| **అహాదీస్ బోధనలు** | **"ఒక మునల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన మునల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

తెలిపారు. నేను జన్మ:త అహ్మదీయుడను. గతంలో నేను కేవలం ఒక సభ్యుడిగా నామ మాత్రముగానే చందాలను చెల్లించేవాడిని. అహ్మదీయుడిని అయ్యినందున ఒక అలవాటు ప్రకారంగా చెల్లించేవాడిని. చందా చెల్లించాలి. తహ్రీకే జదీద్ మరియు వఖ్ఫేజదీద్ చందాలను చెల్లించేవాడిని కాదు. ఈ క్రమంలోనే నా సోదరులందరు నాకు ఈ రెండు చందాల ప్రాధాన్యతలను గూర్చి అహ్మదియ్యా జమాఅత్ సభ్యుడిగా మాత్రమే చందాలను చెల్లించకూడదు. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఆర్థిక త్యాగాలను చేయాలి అని నాకు చాలా బాగా నచ్చజెప్పారు. మరల ఇలా తెలిపారు. కావున నాకు కూడ తహ్రీకే జదీద్ మరియు వఖ్ఫేజదీద్‌లో చందాలు చెల్లించాలనే ఉత్సాహం కల్గింది. నేను ఆ రెండింటిలో కూడ క్రమం తప్పకుండా చందాలను చెల్లించడం ప్రారంభించాను. వాటిలో భాగస్వామి అయిన తరువాత నాలో మార్పు వస్తున్నట్లుగా నేను గమనించాను. స్వయముగా అల్లాహ్ తాలా సామిప్యతను గమనించగలిగాను. నాకు జమాఅత్ బాధ్యతలను కూడ అప్పగించడం జరిగింది. ఈ విధముగా సంపద విషయంలో కూడ అల్లాహ్ తాలా తన కరుణను కురిపించసాగాడు. అన్నింటికి మించి అల్లాహ్ తాలా యొక్క వాఖ్యము "ఒకవేళ నీవు నడుచుకుంటూ నా వద్దకు వచ్చినచో నేను మీ వద్దకు పరుగెడుతూ వస్తాను "ను నేను చందాల శుభములలో పూర్తిగావడంను చూశాను.

ఆస్ట్రేలియాకు చెందిన మెల్బర్న్ నుండి ఒక మిత్రుడు నా ఘటనను ఇలా వ్రాసాడు. వఖ్ఫేజదీద్ ఆర్థిక సంవత్సరం పూర్తిగావడానికి కొన్ని వారముల ముందు " ఎవరైతే ఆర్థికముగా స్థిరపడి ఉన్నారో వారు తక్కువలో తక్కువగా 5000 డాలర్లను వఖ్ఫేజదీద్ చందాగా చెల్లించగలరు అని జమాఅత్ సభ్యులను ప్రోత్సహించడం జరిగింది. మరల వారు ఇలా వ్రాసారు. నేను వఖ్ఫేజదీద్ కోసం 4000 డాలర్లను చందాగా చెల్లించాను. నా వద్ద 5000ల డాలర్లు లేకుండెను. కాని నా మనస్సులో మాత్రం వఖ్ఫేజదీద్ లో ఎలాగైన 5000ల డాలర్ల చందాను చెల్లించాలనే తీవ్రమైన ఆకాంక్ష ఏర్పడింది. కావున జుమా నుండి తిరిగి వస్తున్న సమయంలో నేను దుఆ చేయడం ప్రారంభించాను. ప్రస్తుతం ఇతడు మంచి స్థితిలో నే ఉన్నాడు. అయినా కూడ అల్లాహ్ తాలా భయం మనస్సులో కల్గింది. ఒక తపన ఏర్పడింది. ఆకాంక్ష పెరిగింది. వారిలో దుఆచేయాలనే ఆలోచనలు మొదలైనాయి. మరల ఇలా తెలిపారు. నేను వ్యాపారం చేస్తున్నాను. చిన్నతరహా వ్యాపారం. ఒకరోజు నేను ఆఫీస్ విరామ సమయంలో కొంత సమయం కోసం బయటికి వెళ్ళాను. ఆ చందాను నేను ఏ విధముగా చెల్లించగలను? ఓ అల్లాహ్! నీవే నాకు భాగ్యాన్ని కల్పించుము అని దుఆలు చేస్తునే ఉన్నాను. మరల ఇలా తెలిపారు. నేను తిరిగి ఆఫీస్‌కు వచ్చి చూడగా నా వ్యాపార భాగస్వామి అయిన ఒక క్రైస్తవుడు కూర్చొనిఉన్నాడు. నేను లోపలికి రాగానే ఆఫీస్ తలుపులు మూసివేసి చాలా సంతోషంతో కరచాలనం చేశాడు. ఆపై ఇలా అన్నాడు. ఒక పెద్దవార్త. వివరాలను తెల్పుచున్నాను. ఒక నూతన వ్యాపారం కొరకు ఒక వ్యాపార వేత్త అన్ని రకాల ఏర్పాటు చేసి ఇవ్వమని అడిగాడు. ఇందుకోసం 30,000ల రూపాయలు చెల్లించాడు. వాటిలో మన ఇద్దరికి 15వేలు , 15వేలు వస్తాయి. మరల ఇలా తెలిపాడు. నా దుఆ స్వీకరించబడిందని వెంటనే నాకు అర్థమైపోయింది. అప్పుడు నేను నా వ్యాపార భాగస్వామికి నేను చేస్తున్న దుఆ గురించి, అందుకు అల్లాహ్ తాలాచేసిన సహాయ సహకారాల గురించి వివరించాను. అంతేగాకా అల్లాహ్ తాలాయే నా దుఆకు సమాధానం ఇచ్చాడనే నమ్మకం నాకు కల్గింది. అందుకు నా మిత్రుడు నాతో చారిటి కోసం 5000 డాలర్లు చాలా పెద్ద మొత్తం అవుతుంది అని అన్నాడు. అంతేగాకా నీ దుఆ వలన నాకు కూడ ప్రయోజనం చేకూరింది కావున ఇందుకోసం నేను కూడ కొంత నగదును చెల్లిస్తాను అని కూడ అన్నాడు. ఈ నగదును నీవు చెల్లించాలి కావున అందులో సగం నా తరుపున కూడ చెల్లించుము అని అన్నాడు. అందుకు నేను ఇలాంటి ఇతర అనేక కార్యక్రమాలు ఉన్నాయి. అందులో చెల్లించవచ్చును అని తెలిపాను. ఈ 5000ల డాలర్లను వఖ్ఫేజదీద్ చందాగా చెల్లించాను. ఈ మొత్తాన్ని నేను స్వయముగా చెల్లించవలసినది. మొత్తానికి అల్లాహ్ తాలా నా దుఆను మరియు నా ఆకాంక్షను స్వీకరించాడు. నాకు ఉపకారం చేశాడు.

ఫజీ కూడ ఒక సుదూర దేశం. అక్కడ కూడ జైనల్ అనే ఒక నూతన అహ్మదీయుడు ఉన్నాడు. రెండు మూడు సంవత్సరాల క్రితమే అతడు బైఅత్ చేశాడు. ప్రారంభరీత్యా అతనిని తహ్రీకే జదీద్‌లో చేర్పించడం జరిగింది. అందువలన నామ మాత్రముగా చందా చెల్లించేవాడు. కొంత కాలం తరువాత చందా ఆమ్‌లో కూడ చేర్పించడం జరిగింది. మరియు వసియ్యత్ వ్యవస్థను గూర్చి కూడ తెలియజేయడం జరిగింది. కాని ఈ సంవత్సరం ఆ మిత్రుడు స్వయముగా నా జుమా ప్రసంగాన్ని విని తహ్రీకే జదీద్ మరియు వఖ్ఫేజదీద్ చందాల వాగ్దానంను పెంచాడు. చెల్లింపులు కూడ చేశాడు. మరల చందా ఆమ్‌ను గూర్చి తెలుపగా వారపు ఆధాయంపై 1/16 వంతుగా చందా చెల్లిస్తాను అని వాగ్దానం చేశాడు. ఆ తరువాత క్రమం తప్పకుండా తన వారపు జీతం నుండి చందాను చెల్లించసాగాడు. ఈ నూతన అహ్మదీయుడు ఇలా తెలిపాడు. నేను చందాలను పెంచినప్పుడు నాకు ఉద్యోగంలో పదోన్నతి లభించింది. జనవరి 2024 నుండి జీతం కూడ పెరుగబోతుంది . ఇన్షా అల్లాహ్. మరల ఇలా తెలిపాడు. ఒకవేళ ఎవరైన చందా యొక్క శుభములను గూర్చి తెలుసుకోవాలనుకున్నచో వారు నన్ను అడిగి తెలుసుకోండి.

మైక్రోనేషియాకు చెందిన ముబల్లిఘ్ సర్జీల్ గారు ఇలా వ్రాసారు. ఇక్కడ సైమాన్ సాహెబ్ అనబడే ఒక నూతన అహ్మదీయుడు ఉన్నాడు. ఆర్థిక త్యాగాలను గూర్చి అతనికి వివరించడం జరిగింది. ఈ చందాలను మనం అల్లాహ్ తాలా యొక్క అభిమానంను పొందడం కోసం చెల్లించడం జరుగుతుంది. అంతేగాని ఇది పన్ను కాదు, అల్లాహ్ తాలా దీనిని ఒక ఉత్తమమైన బదులుగా పేర్కొన్నాడు అని కూడ తెలపడం జరిగింది. అప్పటి నుండి ఆ అహ్మదీయుడు ప్రతి వారం చందా చెల్లించడం ప్రారంభించాడు. కొంత కాలం తరువాత అతడు ఇలా అన్నాడు. గతంలో నేను చర్చికి వెళ్ళి అక్కడ చందాలు ఇచ్చినప్పుడు నా జీవితంలో ఎలాంటి మార్పు రాలేదు. కాని ఎప్పుడైతే నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించి అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చుచేయడం ప్రారంభించానో అప్పటి నుండి అల్లాహ్ తాలా నా ఊహకు అందని చోటు నుండి నా అవసరాలను తీర్చుతున్నాడు. ఇందుకు నేనే ఆశ్చర్యపోతున్నాను.

కొన్ని సందర్భాలలో నగదు అవసరం ఉంటుంది. అనుకోకుండా ఎవరో ఒకరు వస్తారు. వారు డబ్బులను ఇచ్చివెళ్ళిపోతుంటారు. అప్పుడప్పుడు భోజనం తక్కువపడుతుంది. అలాంటప్పుడు ఇంట్లో ఉండగానే అల్లాహ్ తాలా ఎవరో ఒకరి ద్వారా భోజనాన్ని పంపిస్తాడు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సైమాన్ గారు తమ స్థోమతను మించి ఆర్థిక త్యాగాలు చేస్తుంటారు.

తంజానియాకు చెందిన అమీర్ గారు ఇలా వ్రాసారు. ఒక మిత్రుడు బషీర్ గారు వఖ్ఫేజదీద్ చందాలో తమ కుటుంబ సభ్యుల పేరుపై 40వేల షిల్లాంగ్‌లను చందాగా చెల్లించాడు. అతని భార్య ఇంటి పరిస్థితులు సరిగా లేవు, ఇలాంటి పరిస్థితులలో ఇంత పెద్ద మొత్తంలో చందా చెల్లించవలసిన అవసరం ఏమున్నది? అని అతనిని అడిగింది. అందుకు అతడు ఈ విషయంలో చింతించవలసిన అవసరం ఏమి లేదు. దైవ మార్గంలో ఆర్థిక త్యాగం చేయువారిని అల్లాహ్ తాలా ఎన్నడు వృధా చేయడు. అతడు తప్పకుండా రెట్టింపు చేసి తిరిగి ఇస్తాడు అని నచ్చజెప్పాడు. ఈ క్రమంలోనే కొన్ని రోజుల తరువాత వారికి రెండు మూడు వివిధ మార్గాల ద్వారా ఎంతటి పని దొరికింది అనగా వారు చెల్లించిన చందా తిరిగి రావడమే గాకుండా ఇంకా ఎక్కువగా ఆధాయం వచ్చింది. మరల ఇలా తెలిపారు. నాకు ఇంతకు ముందే ఈ విషయం పట్ల అవగాహన ఉన్నది. కాని నా భార్యకూడ ఇప్పుడు తన కన్నులతో చందా యొక్క శుభములను చూడసాగింది. కావున ఆమే విశ్వాసం కూడ పెరిగిపోయింది.

జర్మనికి చెందిన జాతీయ స్థాయి వఖ్ఫేజదీద్ సెక్రటరి గారు ఇలా తెలిపారు. మైనజ్ జమాఅత్‌కు చెందిన ఒక విద్యార్థి ప్రభుత్వానికి స్కాలర్‌షిప్ (ఉపకార వేతనం) కోసం దరఖాస్తు చేసుకున్నాడు. విద్యాభ్యాసం కోసం కొంత నగదు కావలసి ఉండెను. ఇలా తెలిపాడు. నా సెమిష్టర్ ప్రారంభం కాబోతుంది. కాని నగదు తక్కువగా

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

ఉన్నది. మరోవైపు వక్ఫేజదీద్ చందా యొక్క ఆర్థిక సంవత్సరం కూడ ముగిసి పోతున్నది. తన చందా తన కుటుంబ సభ్యుల చందాను కూడ చెల్లించవలసి ఉన్నది. వారికి ఉపకార వేతనం ప్రభుత్వం నుండి లభిస్తుందనే నమ్మకం ఉండెను. కాని ప్రభుత్వ సంస్థ ఉపకార వేతనం చెల్లించుటకు నిరాకరించింది. ఇప్పుడు వారి వద్ద ఉన్నటు వంటి నగదును అల్లాహ్‌పై నమ్మకంను పెంచుకుంటూ చందాలో చెల్లించారు. ఆ తరువాత సెమిష్టర్ పూర్తి అయినది. చాలా మంచి మార్కులతో అల్లాహ్ తాలా ఆ విద్యార్థిని ఉత్తీర్ణుడిని చేశాడు. సంబంధిత కార్యాలయం నుండి ముందుగా తిరస్కరించినా కూడ తరువాత అనుకోకుండా 4వేల యూరోలకు సమానమైన నగదును ఆ విద్యార్థి బ్యాంక్ ఖాతాలో జమా చేయడం జరిగింది. మరల వీరు ఇలా తెలిపారు. ఇదంతయు చందాల శుభ ఫలితం వలనే సాధ్యమైనదని నేను నమ్ముతున్నాను.

భారతదేశంలో సావంత్‌వాడి అనే ఒక ప్రాంతం గలదు. అక్కడ సిరాజ్ అనే ఒక అహ్మదియ్య మిత్రుడు ఉన్నాడు. వారు ఇలా తెలిపారు. నేను దైవ మార్గంలో చేయు ఖర్చుయొక్క శుభములను నా కన్నులతో చూశాను. వక్ఫేజదీద్ చందా కోవిడ్ కారణంగా బాకి పడి ఉండెను. రెండు మూడు సంవత్సరాల నుండి ఈ మిత్రుని తోటలోని కర్రలు వర్షం వలన కుళ్ళిపోసాగాయి. వాటిని కొనుగోలు చేసిన వ్యక్తి వాటికి డబ్బులు చెల్లించడం లేదు, వాటిని తీసుకపోవడం లేదు. అందువలన ఈ మిత్రుడు మరొక వ్యాపారికోసం చూడసాగాడు, కాని ఎవరు కూడ కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదు. మరల ఇలా తెలిపాడు. ఈ క్రమంలోనే వక్ఫేజదీద్ ఇన్స్‌పెక్టర్ గారు వచ్చారు. వక్ఫేజదీద్ చందాను చెల్లించమని కోరారు. వెంటనే ఈ మిత్రుడు 2000ల రూపాయలను చందాగా చెల్లించాడు. మరల ఇలా తెలిపాడు. రెండు రోజుల వ్యవధిలోనే గతంలో కొనుగోలు చేసిన వ్యక్తి అనుకోకుండా వచ్చి 20,000ల రూపాయలను చెల్లించి సామాగ్రి మొత్తాన్ని తీసుకవెళ్ళిపోయాడు. ఈ మిత్రుడు ఇలా తెలిపాడు. చందా శుభముల వలన అల్లాహ్ తాలా రెండు వేలను పెంచి 20,000లుగా నాకు తిరిగి ఇచ్చాడు అనేది నా విశ్వాసం. లేనిచో కొన్ని సంవత్సరాలుగా వర్షంలో ఆ సామాగ్రి తడిసి చెడిపోతూనే ఉన్నది. ఇక ముందు కూడ అది అలాగే తడిసి చెడిపోయి ఉండేది.

కెనడాకు చెందిన ఒక మహిళ సభ్యురాలు ఇలా తెలిపినది. జనవరి మొదటి వారంలో నేను వక్ఫేజదీద్ యొక్క నూతన ఆర్థిక సంవత్సరపు ప్రకటన చేసినప్పుడు తాను కూడ తన మరియు తన పిల్లల చందాను చెల్లించాలనే ఆకాంక్షను ఏర్పర్చుకున్నారు. ఈ క్రమంలో బ్యాంక్‌కు వెళ్ళి చూడగా ఖాతలో నగదు లేదు. మొత్తానికి వారు ఇలా తెలిపారు. నేను కూడ చందా చెల్లించుటకు తగిన మార్గాలను నీ వైపు నుండే తెరువుము అని నేను అల్లాహ్ తాలాతో దుఆ చేయసాగాను. ఆ తరువాత కొన్ని రోజుల తరువాత నేను బ్యాంక్ ఖాతను చూడగా అందులో 300ల డాలర్లకు సరిపడ నగదు ఉన్నట్లు తెలిసింది. ఆ నగదు నేను నా మరియు నా పిల్లల పేర్లపై చెల్లించాలనుకున్న చందా మొత్తం. కావున నేను వెంటనే అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుచూ అట్టి నగదును చందాగా చెల్లించాను.

కెనడాకు చెందిన మరొక మహిళ సభ్యురాలు ఇలా తెలిపారు. వారు ముందుగా వాగ్దానం చేసి ఆ తరువాత పూర్తి చందాను చెల్లించారు. ఫలితముగా మరుసటి రోజే పన్నుల శాఖ నుండి మరియు రెవన్యు శాఖ నుండి వారు చెల్లించిన అధిక పన్నును తిరిగి పంపిస్తున్నట్లుగా చెక్‌ను తిరిగి పంపించారు. ఆ నగదు 750 డాలర్లతో కూడినది. ఈ నగదు నేను చందాగా చెల్లించిన నగదుతో సమానం.

తంజానియాకు చెందిన ఒక నూతన అహ్మదియ్య సభ్యురాలు ఆమినా గారు ఇలా తెలిపారు. అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత నేను అహ్మదియ్యత్‌లో ఇతర ముసల్మానులలో లేనటువంటి ఒక ప్రత్యేకమైన వ్యవస్థను చూశాను. ఆర్థిక త్యాగము చేయునప్పుడు ప్రతి చందాకు రసీద్ ఇవ్వడం జరుగుతుంది. ఇలాంటి విధానం మరెక్కడ ఉండదు. మరల ఇలా తెలిపారు. నవంబర్ మౌల్వీగారు జుమా ప్రసంగాన్ని ఇచ్చారు. ఆ క్రమంలో వక్ఫేజదీద్ చందాను గూర్చి వివరించారు. ఆ సమయంలో నా వద్ద ఉన్నటు వంటి నగదు మొత్తాన్ని నేను చందాగా చెల్లించాను. నా ఇంటి పరిస్థితులు సరిగా లేకుండెను. కూతురు గర్భవతిగా ఉన్నది. ఆసుపత్రికి తీసుకవెళ్ళవలసి ఉంటుంది. మొత్తానికి ఇంటికి చేరుకున్నాను. రాత్రివేళ ఇషా తరువాత ఒక వ్యక్తి ఫోన్ వచ్చింది. అతడు రెండు సంవత్సరాల క్రితం నా నుండి కొంత నగదును అప్పుగు తీసుకున్నాడు. ఆ తరువాత నుండి సంప్రదింపులకు దొరకుండా పోయాడు. ఇక ఆ డబ్బులు తిరిగి రావని నేను కూడ ఇక ఆ విషయాన్ని వదిలివేశాను. మొత్తానికి అతడు ఫోన్ చేశాడు. క్షమాపణ కోరాడు. కారణాలు తెలిపాడు. ఆ తరువాత రెండు వేల రూపాయాలను తిరిగి పంపించాడు. మరల ఇలా తెలిపారు. నేను నా అవసరాలను ప్రక్కన పెట్టి దైవ మార్గంలో ఖర్చు చేసినందుకు అల్లాహ్ తాలా నాకు నా అవసరానికి తగినట్లుగా సహాయం చేశాడు. ఆ తరువాత ఆమెకు వెంటనే ఆమే కుమార్తెను ఆసుపత్రికి తీసుకవెళ్ళవలసిన అవసరం వచ్చింది. అల్లాహ్ తాలా అనుగ్రహించాడు. అలా ఆమే కుమార్తే వైద్య పరీక్షలు కూడ జరిగాయి.

అల్లాహ్ తాలా క్రొత్తగా వచ్చేవారిలో కూడ నగదు అల్లాహ్ వైపు నుండే వస్తుందనే ఆలోచనలను కల్పించసాగాడు. ఇలాంటి ఆలోచనలు కేవలం అహ్మదీయులలోనే కల్గుతున్నట్లు మనకు కనిపిస్తుంటుంది.

నైజీరియా అనే మరొక దేశం గలదు. ప్రస్తుతం ఆ దేశ పరిస్థితులు కూడ అంత బాగా ఏమిలేవు. అక్కడి ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు. మేము మారాదీ రీజన్‌లోని ఒక గ్రామాన్ని పర్యటించాము. వారికి చందా ప్రాధాన్యతను గూర్చి వివరించాము. ప్రజలు తమ స్థోమతకు అనుకూలంగా వక్ఫేజదీద్‌లో చందా చెల్లించారు. ఒక అహ్మదీయేతర వ్యక్తి ఇలా అన్నాడు. మీరు మా గ్రామానికి వచ్చి పేదల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. నిజానికి ఇక్కడి పరిస్థితులు మరియు దేశ ఆర్థిక పరిస్థితులు ఎంత క్లిష్టముగా ఉన్నాయో మీకు తెలుసుకదా?. ఇతర ముస్లిం సంస్థలవారు ఇక్కడి ప్రజలకోసం ఏదో ఒకటి తీసుకవస్తున్నారు. కాని మీరు మాత్రం వారి నుండి అడుగుతున్నారు. అందుకు మన ముఅల్లిమ్ గారు ఇలా అన్నారు. నేను అతనికి సమాధానం ఇవ్వడానికి ముందే ఆ గ్రామానికి చెందిన ఒక అహ్మదీయుడు నిలబడి ఎంతో ఉత్సాహంగా అతనికి ఈ విధముగా సమాధానం ఇచ్చాడు. ఇతర ఇస్లామీయ సంస్థలు వస్తున్నాయి. నిజమే. ఏదో ఒక సంక్షేమ కార్యక్రమమును చేపట్టుతున్నాయి. కాని ఏదేని ఇస్లామీయ సంస్థ మనకు ఇస్లాంను గూర్చి ఏమైన నేర్పినదా?. వారు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి వెళ్ళిపోతున్నారు. కాని అహ్మదియ్య జమాఅత్ మాకు ఇస్లామీయ ధర్మంను గూర్చి నేర్పుతున్నది. ఇక్కడికి మా మౌల్వీగారు డబ్బులు వసూలు చేయడానికి రాలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌లు చేసినట్లుగా ఆర్థిక త్యాగాలను గూర్చి ప్రేరేపించుటకు వచ్చారు. తద్వారా మనకు కేవలం ఈ ఇహలోకంలోనే కాకుండా పరలోకంలో కూడ ప్రతిఫలములు లభిస్తాయి. ఈ అవగాహనను అనగా అల్లాహ్ ప్రీతిని పొందుటకు తప్పనిసరిగా త్యాగంచేయాలి, అప్పుడే అల్లాహ్ తాలా అనుగ్రహాలు అధికముగా లభిస్తాయి అనే స్ఫూర్తిని వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత అల్లాహ్ తాలా వారిలో కల్పించాడు. మొత్తానికి ఈ మాటలు విన్న తరువాత ఆ అహ్మదీయేతర మిత్రుడు మౌనంగా ఉండిపోయాడు.

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఇంతటి అందమైన, స్వచ్ఛమైన సభ్యులను ప్రపంచపు అన్ని కోణాల నుండి అనుగ్రహించాడు. మొత్తానికి సమయాన్ని దృష్టియందుంచుకొని అందరి ఘటలను ప్రస్తావించలేక పోతున్నాను. నేను ప్రస్తావించని వారి స్వచ్ఛతలో, విధేయతలో కూడ ఎలాంటి లోపాలు లేవు. వారందరు కూడ అల్లాహ్ తాలా ప్రీతిని ఆకాంక్షిస్తూనే త్యాగాలు చేసారు. అల్లాహ్ తాలా ఎవరికి బాకిపడడం ఇష్టపడడు . అందుకే వారి త్యాగాలను స్వీకరిస్తూ వారి విశ్వాసాన్ని పటిష్టం చేస్తూ పోతున్నాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెల్పినారు. “ ఓ నా ప్రియమైన మిత్రులారా! నేను మీకు కల్గించే నమ్మకం ఏమిటనగా, మీపట్ల సానుభూతిని కనబర్చడం కోసం అల్లాహ్ తాలా నాకు స్వచ్ఛమైన ఉత్సాహంను అందించాడు. మీ విశ్వాస ప్రగతికి మరియు విశ్వాస పరిజ్ఞానం కొరకు ఒక స్వచ్ఛమైన విజ్ఞానమును నాకు అనుగ్రహించాడు. ఈ విజ్ఞానము మీకు మరియు మీ వారసులకు తప్పకుండా అవసరం వస్తుంది. కావున నేను ఇందుకోసమే పటిష్ట సంకల్పముతో ఉన్నాను. మీరు మీ పవిత్రమైన ధనము ద్వారా ధార్మిక కార్యక్రమాలకు చేయుతను అందించండి. అల్లాహ్ తాలా మీకు అందించిన శక్తి సామర్థ్యములు, స్థోమత, సంపదల దృష్ట్యా మీలో ప్రతి ఒక్కరు ఈ మార్గంలో ఖర్చుచేయుటకు వెనకాడకుము. అల్లాహ్ మరియు అతని ప్రవక్తపై మీరు మీ సంపదకు ప్రాధాన్యతను ఇవ్వకండి. అప్పుడు నేను నా శక్తి యుక్తుల మేరకు రచనల ద్వారా అల్లాహ్ తాలా యొక్క దైవదూత నాకు అందించిన అట్టి విజ్ఞానమును మరియు శుభములను ఆసియా, యూరప్ ఖండాలలోని దేశాలకు విస్తరింప జేయుటకు ప్రయత్నిస్తాను. ”

**(ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 516)**

నేడు ఈ ఆర్థిక త్యాగాల వలన మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ఇస్లాం ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఆఫ్రికాలో ఉంటున్న పేదప్రజలు, తక్కువ వనరులు, సౌకర్యాలు ఉన్నటు వంటి అహ్మదీయులు తమ వంతుగా ఉన్నతమైన ప్రామాణిక స్థాయికి చెందిన త్యాగాలు చేస్తున్నప్పటికి వాటి ద్వారా ఇస్లాం ప్రచార కార్యక్రమాలను

మరియు ఇస్లాం వ్యాప్తికి చెందిన కార్యక్రమాలను ఇతర దేశాల వలే తమ దేశాలలో ఉన్నతముగా నిర్వహించుకొను స్థోమతను కల్గిలేవు. అందుకే యూరప్ మరియు అమెరికా వంటి సంపన్న దేశాల వఖ్ఫేజదీద్ చందాల నగదులో అధిక భాగమును ఇలాంటి పేద దేశాలలో జమాఅత్ అభివృద్ధికి, అభ్యుధయ కార్యక్రమాల కోసం ఖర్చుచేయడం జరుగుతున్నది. అల్లాహ్ తాలా ఈ సభ్యులందరి విశ్వాసం, నమ్మకం మరియు ధనము, సంతానంలో అసంఖ్యామైన శుభములను కల్గించుగాకా!. వీరందరు ఏదో ఒక విధముగా జమాఅత్ కొరకు త్యాగాలు చేస్తున్నారు. అన్ని వేళల సేవకై ముందుకు వస్తున్నారు.

ఇప్పుడు వఖ్ఫేజదీద్ యొక్క నూతన సంవత్సరపు ప్రకటనతో పాటు ప్రపంచ దేశాల త్యాగాల పరిశీలనను మీ ముందు ప్రస్తావించుతాను. ఈ సాంప్రదాయం అనాధిగా కొనసాగుతూ వస్తున్నది.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వఖ్ఫేజదీద్ యొక్క 66వ ఆర్థిక సంవత్సరం ముగిసిపోయి 67వ ఆర్థిక సంవ్సరతం ప్రారంభమైనది.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అంతర్జాతీయ్య అహ్మదియ్య జమాఅత్ ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక కోటి 29 లక్షల 41 వేల ఫౌండ్ల ఆర్థిక త్యాగాలను సమర్పించినది. అనగా సుమారు 13 మిలియన్ ఫౌండ్లు. ఈ చందా గత సంవత్సరం కంటే 7 లక్షల 18 వేల ఫౌండ్ల కంటే అధికము.

బ్రిటన్ ఈ సంవత్సరం త్యాగాల పరంగా చూసిన మొదటి స్థానాన్ని సాధించినది. ఆ తరువాత కెనడా, కెనడా కూడ ఈ సంవత్సరం చాలా అధిక త్యాగాలను చేసింది. పైగా వారు జమాఅత్ సభ్యులను కూడ పాల్గొనేల చేశారు. ఇది వారిది ఈ సంవత్సరం యొక్క గొప్ప కార్యక్రమం. ఆ తరువాత జర్మని, నాలుగవ స్థానంలో అమెరికా, పాకిస్తాన్, భారతదేశం, ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్‌కు చెందిన ఒక దేశం, ఇండొనేషియా, మిడిల్ ఈస్ట్‌కు చెందిన మరొక దేశం, బెల్జియం.

ఆఫ్రికా ఖండానికి చెందిన దేశాల స్థానములను చూసినచో మారిషేస్ మొదటి స్థానంలో, ఘానా, బ్రూకీనాఫాసూ, నిజానికి బ్రూకీనాఫాసూ దేశ పరిస్థితులు చాలా ధీనముగా ఉన్నాయి. అయినా కూడ ఆఫ్రీకా ఖండపు దేశాలలో మూడవ స్థానమును దక్కించుకున్నది. తంజానియా, నైజీరియా, లైబీరియా, గేంబియా, మాలి, యుగేండా, సేరలేవన్.

పాల్గొన్న సభ్యుల సంఖ్యను చూసినచో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ సంవత్సరం 44 వేల మంది నూతన సభ్యులు పాల్గొన్నారు. అలా మొత్తం 15 లక్షల 50వేల మంది సభ్యులు పాల్గొన్నారు.

సభ్యులను పాల్గొనేలా చేసిన దేశాలను చూసినచో కెనడా మొదటి స్థానంలో, తంజానియా రెండవ స్థానంలో, కేమ్రాన్, గేంబియా, నైజీరియా, గనిబసావు, మరియు కోంగో కొన్సాసాలు గలవు.

వసూలు పరంగా చూసినచో ఇంగ్లాండ్ లోని జమాఅత్‌ల స్థానాలు ఈ విధముగా గలవు. ఫార్న్‌హామ్, వోస్టర్ పార్క్, వాల్‌సాల్, ఆల్డర్‌షాట్ సౌత్, ఇస్లామాబాద్, జిలంగమ్, ఏష్, చీమ్‌సౌత్, యూవెల్, హిన్‌స్లో సౌత్.

రీజనుల ప్రకారంగా చూసినచో బైతుల్ ఫుతూహ్, ఇస్లామాబాద్, మిడ్‌లాండ్, మస్జిద్ ఫజల్, బైతుల్ ఎహ్‌సాన్.

అత్ఫాలుల్ అహ్మదియ్య ఉపశాఖ పరంగా చూసినచో మొదటి పది జమాఅత్‌లు ఈ విధముగా గలవు. ఆల్డర్ షాట్ సౌత్, ఫార్న్‌హామ్, ఆల్డర్ షాత్ నార్త్, ఏయిస్, ఇస్లామాబాద్, రోహేంమ్ ఫాటన్ వేల్, సౌత్ చీమ్, మాంచర్ట్స్ నార్త్, నార్త్ , బర్మింగమ్ వెస్ట్, బ్రెడ్‌ఫోర్డ్ సౌత్.

చిన్నచిన్న జమాఅత్‌ను చూసినచో స్పేయిన్, వేలి, కేథిలి, నార్త్‌వెల్ష్,నార్త్ హెమ్‌ప్టొటన్, సవానజి.

కెనడాకు చెందిన జమాఅత్‌లను చూసినచో వాన్ ప్రథమ స్థానంలో, తరువాత కెలిగరి, పీస్ విలేజ్, వెన్‌కోవర్, బ్రమ్పటన్ వేస్ట్, టొరాంటో.

కెనడాకు చెందిన 10 పెద్ద పెద్ద జమాఅత్‌లను చూసినచో మిల్టన్ ఈస్ట్, మిల్టన్ వెస్ట్, హమిల్టన్, ఎడ్‌మెంటన్ వెస్ట్, దర్హమ్ వెస్ట్, ఆట్వా వెస్ట్, రిజైనా, అన్నిస్ఫల్, ఎబోస్ట్‌ఫోర్డ్, న్యూ ఫౌండ్‌లాండ్‌లు గలవు.

అత్ఫాలుల్ అహ్మదియ్య ఉపశాఖ పరంగా చూసినచో వాన్ మొదటి స్థానంలో, పీస్‌విలేజ్, టొరాంటో వెస్ట్, వెన్‌కోవెర్, కెలిగిరి మరియు మిసస్ సాగాలు గలవు.

అత్ఫాలుల్ అహ్మదియ్య జమాఅత్ పరంగా చూసినచో దర్హమ్ వెస్ట్, మిల్టన్ వెస్ట్, హదీఖ అహ్మద్, మొంట్రియాల్ వెస్ట్, హమ్మిల్టన్ మౌంటెయిన్.

జర్మనీకి చెందిన అమాఅతలను చూసినచో హమ్‌బర్గ్ ప్రథమ స్థానంలో, ఆ తరువాత ఫ్రాంక్ ఫార్ట్, వేజ్‌బాదన్, గ్రేస్‌గేరావు, రెడ్‌స్టాడెట్.

జర్మనికి చెందిన మొదటి 10 జమాఅత్‌లను చూసినచో వాటిలో రోడర్ మార్క్,రోడ్‌గావు, నిద్దా, ఫ్రెడ్‌బర్గ్, ఫ్లోరిస్‌హాయిమ్, నోయిస్, మైన్జ్, మహ్ది ఆబాద్, ఓస్నా బ్రోక్, బెర్లిన్, కోబ్లెన్జ్.

అత్ఫాలుల్ అహ్మదియ్య ప్రకారంగా చూసినచో డిస్టెన్ బాఖ్, హెసన్ సౌత్ వెస్ట్, రాయిన్ లేన్డ్ ఫాల్జ్ , వెస్ట్ ఫాలన్.

అమెరికాకు చెందిన 10 జమాఅత్‌లను చూసినచో లాస్ ఎంజిల్, మేరిలాండ్, నార్త్ వర్జీయినా, సేయిటల్, సెలికాన్ వేలి, బోస్టన్ , ఆస్టన్, ఓష్‌కోష్, మెనోస్టా, పోర్ట్‌లెండ్.

అత్ఫాలుల్ అహ్మదియ్య ప్రకారంగాచూసినచో సైయిటల్, లాస్ ఎంజిల్, మేరిలాండ్, సౌత్ వర్జినీయా, క్లేవ్‌లేండ్, ఆస్టెన్, సెలికాన్ వేలి. ఓస్‌కోష్, ఇండియానా, జాయిన్.

పాకిస్తాన్‌కు చెందిన జమాఅత్‌లను చూసినచో ప్రథమ స్థానములో లాహోర్, రబ్వా, కారాఅచి, జిల్లాల పరంగా మరియు యువకుల పరంగా చూసినచో ఇస్లామాబాద్. నేను ముందుగా ప్రస్తావించిన జమాఅత్‌లు నగరాల పరంగా ప్రస్తావించాను. జిల్లాల పరంగా చూసినచో ఇస్లామాబాద్, ఫైసలాబాద్, గోజ్రానవాలా, గుజరాత్, సర్గోదా, ఉమర్ కోట్, ముల్తాన్, హైదరాబాద్, మీర్‌పూర్ ఖాస్, దేరా ఘాజి ఖాన్.

అత్ఫాలుల్ అహ్మదియ్య పరంగా చూసినచో మూడు పెద్ద జమాఅత్‌లు ఇలా గలవు. లాహోర్, రబ్వా, కరాచి.

అత్ఫాలుల్ అహ్మదియ్య జిల్లాల పరంగా చూసినచో ఇస్లామాబాద్, ఫైసలాబాద్, నారోవాల్, సర్గోదా, ఉమర్ కోట్, గోజ్రన్‌వాలా, మీర్ పూర్ ఖాస్, గుజరాత్, హైదరాబాద్, షేఖూపూర.

పాకిస్తాన్‌లో కరెన్నీ విలువలు పడిపోయినప్పటికి కూడ ప్రజలు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా పెద్ద మొత్తంలో త్యాగాలు చేశారు.

భారతదేశపు మొదటి 10 రాష్ట్రాలను చూసినచో కేరళ, తమిళనాడు, జమ్ముకశ్మీర్, తెలంగాణ, కర్ణాటక, ఓడిసా, పంజాబ్, వెస్ట్ బెంగాల్, ఢిల్లి, మహారాష్ట్ర.

వసూలు పరంగా జమాఅత్‌లను చూసినచో ప్రథమ స్థానంలో హైదరాబాద్ దక్కన్, కోయంబత్తూర్, ఖాదియాన్, కాలికట్, ముంజేరి, బెంగుళూర్, మేలపాలం, కలకత్తా, కరోలాయి, కేరంగ్.

ఆస్ట్రేలియాకు చెందిన పెద్దల జమాఅత్‌లను చూసినచో మెల్‌బర్న్ లాంగ్ వారన్, కాసల్‌హిల్, మార్స్‌డన్ పార్క్, లోగన్‌ఈస్ట్, మెల్‌బర్న్ బెర్విక్, పెనర్త్, మెలిబర్న్ క్లైయిడ్, పేరామట్టా, ఎడ్‌లేయిడ్ వెస్ట్.

అల్లాహ్ తాలా వీరందరి సంపదలో మరియు సంతానంలో అసంఖ్యామైన శుభములను కల్గించుగాకా! ఆమీన్.

ఫలస్తీనీయుల కోసం దుఆలు చేయమని నేను సూచిస్తుంటాను. కావున ఇప్పుడు కూడ మరల గుర్తుచేస్తున్నాను. తమ తమ ప్రాంతంలో వారి హక్కుల కోసం గొంతికను వినిపించండి. ప్రజలకు కూడ వారిని గూర్చి తెలియజేయండి. ప్రత్యేకించి రాజకీయ నాయకులకు. గతంలో కూడ నేను ఈ విషయాన్ని ప్రస్తావించాను. ఇజ్రాయిల్ ప్రభుత్వం తన దౌర్జన్యంను వీడడం లేదు. అంతేగాకా ఆ ప్రభుత్వం సైన్యానికి 2024 యుద్ధపు సంవత్సరం అనే సందేశాన్ని కూడ పంపించింది.

అల్లాహ్ తాలా ఫలస్తీనీయులను కరుణించుగాకా!. దీని వలన ఇప్పుడు దాని చుట్టు ప్రక్కల ప్రాంతాలకు కూడ యుద్ధం విస్తరించే అవకాశం ఉన్నదని, ఇది ప్రమాదకరమని, దీని ద్వారా మూడవ ప్రపంచ యుద్ధం కూడ జరుగవచ్చునని చర్చించుకుంటున్నారు.

బెరూత్ చుట్టు ప్రక్కల కూడ వారు బాంబుల వర్షాన్ని కురిపిస్తున్నారు. ఇప్పుడు ఈ యుద్ధం పెరుగుతూనే పోతుంది. బయటికి చూడడానికి అమెరికా వారితో మాత్రం మీ యుద్ధ పరిధిని తగ్గించుకోండి అని అంటుంది. కాని వాస్తవానికి ఇవి నోటి మాటలే. నెమ్మదించిన మాటలను మాట్లాడుతున్నారు. నిజానికి వారి లక్ష్యం గాజా నుండి ఫలస్తీనీయులను తరిమి కొట్టడం. ఆ తరువాత ఆ భూభాగాన్ని ఆక్రమించడం.

అల్లాహ్ తాలా ఫలస్తీనీయులను కరుణించుగాకా! ముసల్మానులపై దయ చూపుగాకా!. వారికి కూడ బుద్ధిని, జ్ఞానాన్ని ప్రసాదించుగాకా!. నేటి కాలపు ఇమాం పిలుపునుకూడ ఆలకించి ఆమోదించు భాగ్యాన్నికూడ వారికి కల్గించుగాకా!.

(ఆమీన్).

**ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌తోనే ముస్లిముల ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును**

అనగా మీరందరు కలిసికట్టుగా అల్లాహ్ సూత్రమును పట్టుకొనుము. మీలో మీకు విభేదములుండరాదు. అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును జ్ఞాపకమందుంచుకొనుము. మీరు పరస్పరము శత్రువులగానున్నప్పుడు అతడు మీ హృదయములను ప్రేమతో ఏకమొనర్చెను.(ఆలె ఇమ్రాన్:104)

ఈ పవిత్ర సూక్తిలో ముస్లిం సమాజ ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన కొరకు అనుభవ పూరిత ఒక సూత్రమును అల్లాహ్ తఆలా తెలిపెను. అనగా మీరు ఏకము కాదలచినచో, మీరు పరస్పర విభేదములు, కలహములను విడిచి వర్గ పోరుతో మోక్షము పొందదలచినచో, మీరు స్వయముగా కూడ సుఃఖశాంతులతో యుంటూ ప్రపంచములో శాంతి, సంధికి నాయకులు కాదలచినచో దీనికి ఒక్కటే మార్గము గలదు. అదేమనగా మీరు అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకొనుము. ఇదే మిమ్ములను విభేదము, కలహము నుండి రక్షించును. మీ హృదయముల నుండి కోపము, అసూయ, పరస్పర శత్రుత్వ భావములను తొలగించి మీ హృదయములలో ఆప్యాయత, అనురాగ భావమును ఏర్పరచి మిమ్ములను సోదరులుగా మార్చివేయు మార్గము ఇదొక్కటే. తద్వారా మీ ఐక్యత కొనసాగును. మీలో జాతీయ, సామాజిక ఐక్యత ఏర్పడును. ఈ ఐక్యతయే ఏకైక సమాజము, ప్రపంచ శాంతి స్థాపనకు ఆధారమగును.

అల్లాహ్ సూత్రమనగా పవిత్ర ఖుర్ఆన్ ఇస్లాం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత, విశ్వాసుల సమూహమును అనుసరించుట అని పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషకులు వెల్లడించినారు. కాని ఈ విషయములన్నిటితో పాటు వాస్తవానికి ప్రవక్తృత్వము, ఖిలాఫత్ ఉనికియే అల్లాహ్ సూత్రము. ఎందుకనగా ప్రవక్తృత్వము లేనిదే అల్లాహ్ శాసనము, దాని విధేయత సాధ్యము కాదు. విశ్వాసుల సమూహమును కూడ అనుసరించరాదు. ఆంహజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పాటైన ఖిలాఫతే అల్లాహ్ సూత్రము. దాని ద్వారనే సమాజ ఐక్యత ముడిపడియున్నది.

హజ్రత్ అబూదర్ద రజియల్లాహు అన్హు ఇట్లు ఉల్లేఖించిరి.

అనగా నా తరువాత అబూబకర్ రజి, ఉమర్ రజిను అనుసరించుము. ఎందుకనగా వీరిద్దరు అల్లాహ్ పొడుగాటి త్రాళ్లు. వీరిద్దరిని అనుసరించిన వారు ఎన్నడు విరగని కడియంను పట్టుకున్నట్లే.

(తఫ్సీర్ అద్దుర్రుల్ మన్సూర్ భాగము 1 పుట 584 ముద్రణ దారుల్ కుతుబుల్ ఇల్మియ్య బేరూత్)

దీనితో స్పష్టమైనదేమనగా ప్రవక్తృత్వము తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపర ద్వారనే ముస్లిముల ఐక్యత, మానవ జాతి కొరకు ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును.

ఇదొక చరిత్రాత్మక వాస్తవికత. అనగా మానవజాతికే మచ్చ తెచ్చిన అవిశ్వాసము, దుర్మార్గము అధర్మము, మార్గభ్రష్టత్వము, హింస, దౌర్జన్యము తీవ్ర స్థాయికి చేరిన సమయములో అల్లాహ్ తఆలా క్రీ.శ. 610లో అరబ్‌లోని మహా నగరము మక్కాలో హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఇస్లాంను ప్రారంభించెను. అరబ్ జాతి మూర్ఖ, పశువుల లక్షణములు గల, సద్గుణములు లేమితనము, అన్ని రకాల దుష్ప్రవర్తనలు, నిర్లజ్జతపై గర్వము పడేవారు. అహంకారము, తిరుగుబాటు స్వభావము కలిగిన జాతిగా యుండెను. వారి బానిసత్వమును అవలంబించి, అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకున్నారు. కనుక వారి పరిస్థితి పూర్తిగా మారిపోయినది. వారు మూర్ఖుల నుండి మానవులు, మానవుల నుండి సత్ప్రవర్తనలు గల మానవులు, సత్ప్రవర్తనలు గల మానవుల నుండి దైవము గల వారిగా దైవము గల వారి నుండి దైవ స్వరూపులుగా మారిరి.

ఒకరు మరొకరి రక్త పిశాచులుగా యున్నవారు రక్త సంబంధములు కూడ తెల్లబడేలా పరస్పరం సోదరులుగా మారి పోయిరి. చిందర వందరమైన, అహంకారము గల జాతి శీశమును కరిగించిన గట్టిన గోడ వలె ఏకమైరి. అంతర్జాతీయ అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులు సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లనిరి.ఇంకను ఇట్లనిరి.

"అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. వందల, వేల సంఖ్యలో మృతులు తిరిగి కొన్ని రోజులలోనే పునర్జీవితులైనారు. తరతరాల నుంచి అవినీతి పరులైన వారికి దివ్యమైన రూపం లభించింది. అంధులు తిరిగి చూడగలిగినారు. మూగవారి నాలుకల నుంచి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంత వరకు ఏ కన్నూ చూడలేదు. ఏ చెవి వినలేదు. ఈ విచిత్రం మీకు తెలుసునా? ఇదంతా కటిక చీకటిలో ఒకడు చేసిన ప్రార్థనల వల్ల జరిగింది. అతడు సంపూర్ణముగా దేవుని ధ్యానంలో నిమగ్నుడై ప్రపంచంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చి, ఒక నిరక్షరుడు, నిస్సహాయుడు అయిన వ్యక్తికి ఈ అద్భుత చర్య అసాధ్యమైనను అతడు దీన్ని సాధించినాడు."

(బరకాతుద్దుఆ – రూహానీ ఖజాయిన్ సంపుటి 6 పుట 10,11)

మొదటి కాలపు గౌ॥ అనుచరులలో ప్రపూర్ణ జీవనుడు, స్వయంభువు, సర్వస్థితి కారణుడు ఏకైక అల్లాహ్ పట్ల సజీవ విశ్వాసము, నమ్మక నిధి కలిగియుండుటయే వారి ఆచరణ శక్తి రహస్యము. వారి విజయము, సఫలమునకు అసలు కారణము వారి ధార్మిక, ప్రవర్తన, ఆధ్యాత్మిక గొప్పతనమే. అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకోవడమే అన్నిటి కంటే గొప్ప విషయము.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారమే ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌నే ముస్లిములు ఆశ్రయించిరి. అప్పటి అతి ధృఢమైన ప్రభుత్వములైన ఈరాన్, రోమ్‌ను జయించినటువంటి ఐక్యత వారిలో ఏర్పడినది. ఖులఫాల పేరు వినగానే ఖైసర్, కిస్రాల వెన్నులో కూడ వణుకు పుట్టేది. వారి ఆదేశములను తూచ పాటించడం తమ కర్తవ్యముగా భావించేవారు. కాని కాలము గడుస్తున్న కొద్ది ముస్లిములు తమ ఈ విశిష్టతలను వీడసాగినారు. ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌ను అంతమొందించినప్పుడు వారిలో బాహ్యాంతర క్షీణత మొదలైనది. ఖిలాఫతె రాషిదహ్‌లోని మూడవ ఖలీఫా హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అమరత్వము తరువాత ముస్లిం సమాజములో ప్రారంభమైన కుట్రల పరంపర తరువాతి ఐదు సంవత్సరములలో జరిగిన యుద్ధములు, రక్తపాతము వలన ఖిలాఫత్‌ను అంతమొందించినది. ఇస్లాం ప్రపంచము ఎంతటి విభేదమునకు గురైనదనగా ముస్లిం సమాజము వర్గముల రూపంలో ముక్కలైనది. వారి విశ్వాసములు, అభిప్రాయములు కూడ మారిపోయినవి. రక్తపాతము, పరస్పర ద్వేషముల బాధాకరమైన పరంపర మొదలై నేటి వరకు తగ్గే సూచన లేదు. ఇటువంటి గాఢాంధాకార కాలము గురించి ఆంహజ్రత్

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిరి. దానిని హుజైఫ రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి.

అనువాదము: "ప్రవక్తృత్వము అల్లాహ్ కోరినంత కాలము వరకు మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫతె (రాషిదహ్) ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం కఠినమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం క్రూరమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. ఆ తరువాత ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడును. ఆ తరువాత వారు మౌనము వహించిరి".

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 404)

అనగా ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడు ఖిలాఫత్ రెండు కాలముల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తనందించిరి. వాటి మధ్య కాలములో ప్రాపంచిక రాజరికము ఏర్పడును. మొదటి కాలపు ఖిలాఫత్ హజ్రత్ అబూబకర్ రజి ద్వారా ఏర్పడినది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో భవిష్యవాణి (మిష్కాత్:436) అనగా ఖిలాఫత్ 30 సంవత్సరములు నడుచును ప్రకారము 30 సంవత్సరముల తరువాత హిజ్రి 40వ సం॥లో హజ్రత్ అలి కరముల్లాహ్ వజ్‌హహు అమరత్వముతో ఈ ఖిలాఫతె రాషిదహ్ ముగిసినది. అనంతరం హిజ్రి 41వ సం॥ నుండి హజ్రత్ అమీర్ ముఆవియా రజి ద్వారా బనూ ఉమయ్యహ్ ప్రభుత్వము ఏర్పడినది. అనంతరం హిజ్రి 132 సం॥లో మర్వాన్ సాని తరువాత అబుల్ అబ్బాస్ అబ్దుల్లాహ్ బిన్ సఫాహ్ ద్వారా బనూ అబ్బాస్ ప్రభుత్వము ఏర్పడినది. దీని పరంపర హిజ్రి 656 సం॥ వరకు కొనసాగి అల్‌ముతసిమ్ బిల్లాహ్ హయాంలో ముగిసినది. ఈ విధముగా ఖిలాఫత్ రాజరికములో మారి క్రూర, కఠిన ప్రభుత్వముల ఒక సుదీర్ఘ, ఇబ్బందులతో కూడిన కాలమునుగడుపుచు ముహమ్మదీయ సమాజము ఈ చివరి కాలమునకు చేరినది. ఇందులో అల్లాహ్ తఆలా తన ప్రత్యేక నిర్ణయము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ అలైహిస్సలాంను పంపి మరొక్కసారి ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ పరంపరను హజ్రత్ ఇమామ్ మహ్ది అలైహిస్సలాం మరణము తరువాత క్రీ.శ. 1908 లో స్థాపించెను. ఈ క్రమంలో ఏప్రిల్ 2003 సం॥ నుండి అహ్మదియ్య జమాఅత్ ఐదవ ఉత్తరాధికారి సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారున్నారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మౌనముతో ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ ఈ ద్వితీయ కాలము శాశ్వతమైనదని సంజ్ఞ చేసినట్లు మా విశ్వాసము. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ తమ రచన అల్ వసియ్యత్ పుట 7 లో ఇది శాశ్వతమైనదని శుభవార్తనిచ్చుచు ఇట్లనిరి.

''కనుక ఓ చిరంజీవులారా! అల్లాహ్ పద్ధతి ఆది నుండి కొనసాగుచున్నదేనగా అల్లాహ్ తఆలా రెండు పద్ధతులను చూపుచున్నాడు. తద్వారా వ్యతిరేకుల రెండు సంతోషములను తిరస్కరించి చూపును. ఇప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రాచీన పద్ధతిని వీడుట సాధ్యము కాదు. కనుక నేను మీకు తెలిపిన ఈ విషయము వలన బాధ పడకుము. మీ హృదయములు ఆందోళన చెందకూడదు. ఎందుకనగా మీరు ద్వితీయ నిర్ణయమును దర్శించుట కూడ తప్పనిసరి. దాని రాక మీ కొరకు మంచిదే. ఎందుకనగా అది శాశ్వతమైనది. దాని పరంపర ప్రళయ దినము వరకు అంతము కాదు. నేను వెళ్లిపోనిదే ఆ ద్వితీయ సాంప్రదాయము రాలేదు. కాని నేను వెళ్లిపోయిన తరువాత అల్లాహ్ తఆలా ఆ ద్వితీయ సాంప్రదాయమును మీ కరకు తీసుకొచ్చును. అది సదా మీతోనే యుండును".

శ్రోతలారా! పవిత్ర ఖుర్‌ఆన్‌లోని నూర్ అధ్యాయపు ప్రవక్తృత్వ సూక్తిలోని దైవ వాగ్దానము, చివరి కాలములో ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ మరల ఏర్పాటు గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశము మేరకు నేటి కాలములో ముస్లిం సమాజ ఐక్యత, కేంద్రీకము ఈ గొప్ప బహుమానముతోనే ముడిపడియున్న విషయము విధితమే. ఖిలాఫత్ వ్యవస్థ ఏర్పాటు, ధృఢత్వము తప్ప మరే ఇతర ప్రాపంచిక ఉద్యమము, ఉపాయము ముస్లిముల ప్రస్తుత క్షీణత, దుర్భర స్థితి, విభేదము, విచ్చలవిడితనమును దూరము చేయుటలో, ఇస్లాం వైభవము, విజయమును నిరూపించుటలో సఫలము కాజాలదు. ఇటువంటి కాలము గురించే భవిష్యవాణి రూపంలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపదేశము గలదు. దానిని హజ్రత్ హుజైఫ రజి ఉల్లేఖించినారు. ముస్లిముల క్షీణతను ప్రస్తావించుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

"పీడనముతో కూడిన సంధి కాలము వచ్చును. జమాఅత్ వర్గములకు గురి అగును. అప్పుడు మహా వైభవోపేతుడైన అల్లాహ్ ఖలీఫా అప్పుడు భూమిపై యుండి, నిన్ను వీపుపై కొట్టి, నీ ధనము తీసుకున్నను నీవు అతని మాట విని అతని పట్ల విధేయత వహించుము, ఎవరు లేకున్నచో వృక్షపు మొదలు పట్టుకొని యుంటూ మృతి చెందుము. (శాశ్వతముగా అందరితో విడిపొమ్ము)".

(ముస్తద్‌రక్ ఇమామ్ హాకిమ్ కితాబుల్ ఫితన్ అల్‌మలామిమ్ భాగము 4 పుట 432, 433)

ఇంకను ఇట్లనిరి.

అనగా ఇటువంటి విభేదము, క్షీణత సమయమున నీవు భూమిపై అల్లాహ్ ఖలీఫాను చూచినచో నీ శరీరము గుంజుకున్న, నీ ధనము లాక్కున్నా అతనితో గట్టి సంబంధము ఏర్పరచుకొనుము. అనగా ప్రాణ, ధన త్యాగము సమర్పించుచు ఆ దైవ వరమును గౌరవించుచు దానితో ముడియుండుము".

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 3,4)

శ్రోతాలారా! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులు ఒక గొప్ప భవిష్యవాణి కలిగియున్నవి. నేటి ఇస్లాం ప్రపంచ ఆందోళన, అశాంతి, వర్గ పోరు, పరస్పర రక్తపాతమును సూచించుచన్నవి. దీని ఏకైక చికిత్స ప్రవక్తృత్వ విధానములో ఏర్పడు ఖిలాఫత్‌తో కలిసియుండుటయే అని నిర్ణయించిరి. ఈ ఉద్దేశము కొరకే ముస్లిం ఉలమాలు, పండితులు, మేధావులు కూడ పదే పదే ముస్లిములకు ఈ విషయమును సూచించుచు వచ్చినారు.

ఇస్లాం మేధావి మౌలానా అబ్దుల్ మాజిద్ దరియాబాది ఇట్లు వ్యాఖ్యానించిరి. "ఇంత విభేదము, వర్గ పోరు ఏర్పడినను ఇరాక్ ముఖము ఎటున్నది, సీరియా ముఖము ఎటున్నదో, ఈజిప్టు ఎటు, హిజాజ్ ఎటు, యమన్ గమ్యం ఏది, లిబనాన్‌ది ఏదో ఎవరికి ఆలోచన కలగడం లేదు. ఒక్క ఖిలాఫతె ఇస్లామియ నేడు యుండినచో ఇంత చిన్న చిన్న ముక్కలలో ముస్లిం రాజ్యమెందుకు విడిపోయేది. ఖిలాఫత్ రద్దు శిక్షణను తుర్కీ, ఇతర పాలకులు నేటి వరకు అనుభవించుచున్నారు. ఖిలాఫత్‌ను వీడి చిన్న చిన్న జాతుల ఏ రాగమును షైతాన్ ఊదినదో దానిని తమ ఆలోచనల నుండి తొలగించడం లేక పోతున్నారు".

(అఖ్బార్ సిద్ఖె జదీద్ లఖ్నో క్రీ.శ. 1 మార్చి 19874)

మౌలానా సయ్యద్ అబుల్‌హసన్ అలి నద్వీ "15వ శతాబ్దిలో ఇస్లాం ప్రపంచ పది సూత్రముల కార్యక్రమము" శీర్షికన ఇట్లు వ్రాసినారు.

"ఏ ముస్లిం ఖిలాఫత్ అనివార్య సంస్థ, పవిత్ర వ్యవస్థను స్థాపించాలని ముస్లిములు ఆదేశించబడిరో దానినే నేడు వారు కోల్పోయి నారు. దానిని పోగొట్టుకొనిన నష్టపరిహారమును విభిన్న రకాలుగా వారు చెల్లించు చున్నారు".

(అఖ్బార్ తామీరె హయాత్ లఖ్నో క్రీ.శ. 25 అగస్టు 1988)

అహ్లె సున్నత్ వల్ జమాఅత్ అధికారిక పత్రిక "జిద్దో జహద్" లాహోర్ డిసంబర్ 1960 తేదీన ఇట్లు అభిప్రాయపడెను. ''ప్రవక్తృత్వ

విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపరను ముగించి ముస్లిములు తమ స్వార్థము కొరకు తమ పై అన్నిటికంటే పెద్ద దౌర్జన్యము చేసుకున్నారు. వెళ్లి గడ్డి తిని తమ కడుపు నింపుకొమ్మని ముస్లిం సమాజమును గొర్రెల వలె అరణ్యములోకి నెట్టినారు. ముస్లిములు విడిపోకుండా వారిని ఒక కేంద్రముపై కూడబెట్టే, ఒక లక్ష్యము నియమించి వారి సంస్థాపరమైన శక్తిని రక్షించేందుకు ఖిలాఫత్ ఏకైక మార్గముగా యుండెను".

"తన్జీమ్ అహ్లె హదీస్" వారపత్రిక లాహోర్ సంపాదకులు ఇట్లు వ్రాసిరి.

"జీవితములోని ఈ చివరి క్షణాలలో కదూ ఒక్క సారి ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ దృశ్యమును చూచినచో ముస్లిం సమాజ అదృష్టము చక్కదిద్దే అవకాశము రావచ్చును. కలత చెందిన అల్లాహ్ మరల రాజీ పడవచ్చును. సుడిగుండములో చిక్కుకున్న ముస్లిం సమాజ ఈ పడవ బహుశ దాని పిడికిలి నుండి బయట పడి సురక్షిత ఒడ్డుకు చేరవచ్చును. లేనిచో ప్రపంచములోని ప్రతి అధికారమునకు సానుకూలంగా ప్రయత్నించినారు, కాని ఇస్లాం విజయము, పవిత్ర ఖుర్ఆన్ అధికారము కొరకు ఏమి చేసినారని అడుగును"

(తన్జీమ్ అహ్లె హదీస్" వారపత్రిక లాహోర్ 12 సెప్టెంబర్ 1969)

"ఇస్లామిక్ దావా సెంటర్" ఇట్లు వ్రాసెను.

"ముస్లిములు నేడు అన్ని విధాలా అవిశ్వాసుల అధీనములో యున్నారు. యుగొస్లావియాలో ముస్లిములు బహిరంగంగా హతమవడం లేదా ఇథోపియా, సోమాలియాలో కరువు, పాకిస్తాన్‌లో బహిరంగ రక్తపాతం లేదా కశ్మీర్ సమస్యలు కావచ్చును. ... నలు వైపులుగా ముస్లిములు నేడు ఆపదలో యున్నారు. ఈ సమస్యలన్నిటికి ఒక్కటే పరిష్కారము గలదు. అదే ఖిలాఫత్ స్థాపన. ఖిలాఫత్ స్థాపన, వారికి ఒక్క ఖలీఫా నియమితుడగుట ప్రపంచవ్యాప్త ముస్లిములందరి బాధ్యత. దానిని వీడుటను గొప్ప వైభవోపేతుడైన అల్లాహ్ నిషేధించెను. ఇది ఎటువంటి బాధ్యతనగా ఒక ముస్లిం ఇష్టము, అయిష్టముతో దీనికి సంబంధము లేదు. ఈ బాధ్యతను పూర్తి చేయుటలో నిర్లక్ష్యము, సోమరితనము, అశ్రద్ధ పనికిరాదు. అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌కు ఎంత ప్రాధాన్యత ఇచ్చెననగా ఇందులో నిర్లక్ష్యము వలన అల్లాహ్ కఠినమైన శిక్ష విధించును".

(నిదాయె ఖిలాఫత్ 29 సెప్టెంబర్-12 అక్టోబర్ 1992)

ముస్లిం ఉలమాలు, మేధావులు ఖిలాఫత్ కోరిక వరకే పరిమితం కాక ఏదో ఒక రకంగా ముస్లిం సమాజములో ఐక్యత ఏర్పడాలని శత విధాలా ప్రయత్నములు చేసినారు. కాని అసఫలము, పరాజయము వారికి ఎదురైనది. వారి ప్రయత్నముల నిరాశ కలిగించిన ఫలితముల గురించి అల్లామా సయ్యద్ సులేమాన్ నద్వీ సమాజ ఐక్యతపై అనుభవాలను ప్రస్తావించుచు ఇట్లు వ్రాసిరి. "ముస్లిముల రాజకీయ విభేదము ఇప్పుడు దాగియున్న విషయము కాదు. మనము గతములో ముస్లిం లీగ్‌ను ఏర్పాటు చేసినాము. ఆ తరువాత ఖిలాఫత్‌ను ఏర్పాటు చేసినాము. మరల జమ్ఇయ్యత్‌ను నెలబెట్టినాము. అనంతరం ముస్లిం కాన్ఫరెన్స్‌ను స్థాపించినాము. ఆ తరువాత ఇహ్రార్ మైదానములోకి వచ్చినది. వారిలోని ప్రతి ఒక్కరు ముస్లిముల రాజకీయ ప్రతినిధిగా ప్రకటించుకున్నారు. ప్రతి ఒక్కరు జాతి మొత్తానికి వ్యాఖ్యాతగా ప్రకటించుకొనెను. ఇటువంటి స్థితిలో ఇప్పటి వరకు ముస్లిముల ఏ కార్యక్రమము కూడ ఆచరణకు నోచుకోలేదు, ఇక ముందు కూడ నోచుకోదు. ముస్లిములకు సంస్కరణ ఆహ్వానము ఇచ్చే ముందు ఈ చిక్కుముడులను ఓడించడం, విఫలం చేయవలసిన అవసరమున్నది. వాటిలోని కొన్నిటిని సమాధి చేయవలెను, మరి కొన్నిటి ఉద్దేశములను మార్చివేయవలెను. ఒక్క సంస్థను మాత్రమే కొనసాగించవలెను". (రిసాలా మఆరిఫ్ సెప్టెంబర్ 1993)

యదార్థమేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారము ముస్లిముల విద్యావంతులు ఆకాశము క్రింద నీచమైన ప్రాణులుగా మారినపుడు వారితో సమాజ ఐక్యతను ఆశించుట అవివేకమగును. ఎందుకనగా హృదయములను కలుపుట, వారిలో పరస్పర ప్రేమానురాగము, ఆప్యాయత కల్పించుట, అనంతరం మొత్తం సమాజములో ఐక్యత, ఏకీభావమును సృష్టించుట అల్లాహ్ తఆలా అవతారులు, సందేశహరులు చేయుదురు. ఇందుకు అల్లాహ్ తఆలా పదునాలుగవ శతాబ్ద ఆరంభములో అల్లాహ్ ఖలీఫా మహ్దీ, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. ఆ మహా గొప్ప ఖలీఫాను (తజ్కిరహ్:490) అనగా భూమిపై నున్న ముస్లిములందరిని ఒక్క ధర్మముపై సమావేశపర్చుమని ఆదేశించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ప్రపంచములోని వివిధ ప్రాంతములలో అనగా యూరప్ అయినను, ఆసియాలో నివసించుచున్నను సత్యస్వభావము కలగిన ప్రజలందరిని దైవ ఏకత్వము వైపు ఆకర్షించుట, అతని దాసులందరిని ఒక్క ధర్మముపై కూడబెట్టాలని అల్లాహ్ తఆలా ఆదేశించుచున్నాడు. ఇదే అల్లాహ్ తఆలా ఉద్దేశము. ఇందుకే నేను పంపబడినాను". (అల్ వసియ్యత్)

ఇదే విధముగా మరో చోట వారిట్లనిరి. "ఈ కాలపు సురక్షితమైన కోటను నేను. నాలో ప్రవేశించిన వాడు దొంగలు, దోపిడీదారులు, కఠినులు, క్రూరుల నుండి తన ప్రాణమును రక్షించుకొనును. కాని నా గోడల నుండి దూరముండదలచిన వానికి నలు వైపుల నుండి మరణము వచ్చే అవకాశమున్నది. అతని శవము కూడ సురక్షితముగా యుండదు". (ఫతహ్ ఇస్లాం:34)

కనుక నేడు ముస్లిం సోదరులకు మేము చెప్పదలచినదేమనగా ఐక్యతను స్థాపించు ఖిలాఫత్, ధర్మమును పూర్తి చేయగల ఖిలాఫత్, ఇస్లాం ద్వితీయ వైభవము, ఇస్లాం అంతర్జాతీయ విజయమునకు ఆధారమైన ఖిలాఫత్ మానవుని చేతుల మీద కాక అల్లాహ్ చేతుల ద్వారా స్థాపించబడినది. దానిని అహ్మదియ్యా ఖిలాఫత్ రూపంలో అల్లాహ్ తఆలా ప్రారంభించెను. దీని నీడన నిలబడి ప్రస్తుత కాలంలో దజ్జాలీ కుట్రలు, కుతంత్రాల నుండి మోక్షము పొందవచ్చును.

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లు ఉపదేశించిరి.

"మీ ఐక్యత ఖిలాఫత్‌తో ముడిపడియున్నదని గుర్తుంచుకొనుము. ఒక్క సమాజమును సిద్ధము చేయు కార్యము అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించబడెను. ఇది మరెవ్వరితో సాధ్యము కాదు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసలను ఏకైక సమాజముగా సిద్ధము చేయు కార్యమును ఈ కాలములో అల్లాహ్ తఆలా అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించెనని అల్లాహ్ ప్రమాణము చేసి ఈ మస్జిదులో ప్రకటించుచున్నాను. దీనితో సంబంధము తెంచుకున్న వ్యక్తి ఒకే సమాజము నుండి తన బంధమును తెంచుకొనును. పుణ్యము పేరున చేసినను అతని ఏ ప్రయత్నము ఎన్నడు సఫలము కాదు".

(ఖుత్బా జుమా 16 జూలై 1993 మస్జిద్ ఫజల్ లండన్)

మన ప్రస్తుత ఇమామ్ సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ వార్షిక ఇజ్తిమా 2016 సందర్భమున తన సందేశములో ఇట్లు తెలిపిరి.

"ఇప్పుడు మీరు ఖిలాఫత్‌తో ముడిపడి యుంటెనే ధార్మిక, ప్రాపంచిక ప్రగతి, అభివృద్ధి పొందగలరని సదా గుర్తుంచుకొనుము. దీని ద్వారా మీరు ఐక్యతతో యుండగలరు. మీలో పరస్పరం ప్రేమ వృద్ధి చెందును. ... వాస్తవానికి ఖిలాఫత్ అల్లాహ్ తఆలా తరపున అందించబడిన ఒక గొప్ప వరము. అల్లాహ్ తఆలాయే ఖలీఫాను నియమించును. ఇరు వైపుల ప్రేమను కూడ అల్లాహ్ తఆలాయే ఏర్పరచును. ఇతరులెవరైనా చూడదలచినచో అతనికి ఈ సాక్ష్యమే సరిపోవును. అనగా ప్రతి శుక్రవారము రోజున ఇటు లండన్‌లో నా ఖుత్బా జరుగుచుండగా అటు ప్రపంచవ్యాప్త అహ్మదీయులందరు పూర్తి ఏర్పాట్లతో టి.వి. ముందు కూర్చొని ఎమ్.టి.ఏ. ద్వారా ప్రత్యక్షముగా దానిని

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 02 - MAY - 2024 Issue No - 18

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

వింటుంటారు. ఇంకా గృహములలో, మస్జిదులలో ఖుత్బా గురించి చర్చించుకుంటారు. ఇలా తమ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రగతికి తగు ప్రయత్నములు చేయుదురు. ఇస్లాం ఈ ఐక్యతనే తన విశ్వాసులలో పుట్టించదలచెను. ఈ ఉద్ధేశము అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా అద్భుతంగా పూర్తగుచున్నది".

కనుక ప్రస్తుత కాలములో ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ ద్వార మాత్రమే ప్రపంచ ముస్లిముల ఐక్యత, ముస్లిం సమాజనేకీబావము ముడిపడియున్నది. ఇక ముందు ప్రపంచ శాంతి స్థాపన కూడ అల్లాహ్ తఆలా ఏర్పాటు చేసిన ఖిలాఫత్‌పైనే ఆధారపడియున్నది. మేమి విషయమును ఎంతో గట్టిగా, నమ్మకముతో చెప్పగలము. ఎందుకనగా శాంతి స్థాపన కొరకు ప్రపంచములో నేటి వరకు చేయబడిన ప్రయత్నములన్నియు ఎన్నడు సఫలం కాలేదు. భవిష్యత్తులో కూడ ఈ ప్రయత్నములు ఐక్య రాజ్య సమితి స్థాయిలో జరిగినను, ప్రాంతీయ స్థాయిలో జరిగినను ఎన్నడు సఫలము కావు. ఎందుకనగా ప్రపంచములో శాంతి స్థాపన కొరకు చేయబడు ప్రతి కృషి స్వార్థము, అన్యాయము, అధికారమును కొనసాగించుటకు జరుగుచున్నది. వారి యుద్ధములు శాంతి స్థాపన కొరకు కాక వనరులను ఆక్రమించుకొనుటకు, తమ లాభముల రక్షణ, హద్దులు దాటి ప్రతీకారము తీర్చుకొనుట లేదా తమ వ్యతిరేకులను అవమానించి సర్వ నాశనం చేయుటకు జరుగుచున్నవి. వారి నాయకులు తమ గృహములో మాత్రము శాంతిని కోరుచున్నారు. కాని ఇతరుల గృహములలో రగిలిన అగ్ని పట్ల వారికి ఎలాంటి శ్రద్ధ లేనే లేదు.

ఈ పరిస్థితులకు అనుగుణంగా నేడు సంపూర్ణ న్యాయము, నిస్వార్థ మార్గదర్శనము చేయగల పిలుపు ఏదైనా యున్నదంటే అది అల్లాహ్ తఆలా ఈ కాలములో పంపిన న్యాయమూర్తి, నిర్ణయాధికారి పిలుపే. అతడు మాత్రమే న్యాయముతో విభేదాలను తీర్మానించును. ఏ చలాకీతనము, తెలివితేటలు తుదకు సత్య ప్రయత్నములు కూడ అంతర్జాతీయ సంక్షోభము నుండి ప్రపంచమును కాపాడుటలో సఫలము కాజాలవు. న్యాయమూర్తి, నిర్ణయాధికారి అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత వారి పిలుపు ఇప్పుడు వారి ఉత్తరాకాధికారి పిలుపే. ఆ చెలిమ నుండే దాహము తీర్చుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తీసుకొచ్చిన ఆ కాంతితోనే చూచును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఖిలాఫత్ స్థాపన వాగ్దానమును పూర్తి చేసినట్లే కేవలం ఖిలాఫత్ ద్వారనే ప్రపంచములో శాంతి స్థాపన అను ఈ వాగ్దానమును కూడ పూర్తి చేయునని మేము విశ్వసించు చున్నాము. ఒక ధార్మిక మార్గదర్శకుని అనర్థ కోరికగా మీరు దీనిని భావించవచ్చు. కాని ఈ విషయము పూర్తి అగునట్లు ప్రపంచము ఒక రోజు చూడునని నేను నమ్ముచున్నాను. ఇన్ షా అల్లాహ్."

(ఖితాబ్ మన్‌హాయిమ్ జర్మని 2010)

ప్రస్తుత సంక్షోభము గురించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా వివిధ ప్రాంతములలో విభిన్న కోణములో ప్రపంచమునకు మార్గదర్శనము చేసిరి. శాంతి స్థాపన కొరకు ఇస్లామీయ బోధనలను స్పష్టము చేసినారు. ఈ సంక్షోభ కారణాలు, దీని పరిధి, దీని ఫలితములు, దీని నుండి మోక్షము పొందు మార్గములను వివరముగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా తెలిపిరి. వారు కేవలం మార్గదర్శనము చేయడమే కాక ఆచరణాత్మక చర్యలు కూడ చేపట్టిరి.

(జులై 31, 2017. సోమవారం.)

ఈ రోజు కార్యక్రమము ప్రకారం కబాబీర్ (ఫలస్తీన్), గాంభీయా, హేటి, ఫలస్తీన్, కరోషియా, సైపర్స్, ఇండోనేషియా, నేపాల్, అమెరికా, హెంగిరీ మరియు దక్షణ కోరియా నుండి వచ్చిన అతిథులు మరియు బృంధాలు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బెనస్రిహిల్ అజీజ్‌తో భేటి కావడం కోసం సిద్ధంగా ఉన్నారు. ఈ భేటి కార్యక్రమము ఉదయం 11 గంటల 10 నిమిషాలకు ప్రారంభమైనది.

హుజూర్ అన్వర్‌తో కబాబీర్ బృంధపు భేటి.

కబాబీర్ (ఫలస్తిన్) నుండి ఈ సంవత్సరము 57 మందితో కూడిన ఒక బృంధం వచ్చినది. ఈ బృంధంతో హుజూర్ గారి భేటి కార్యక్రమము మహమూద్ ప్రాంగణములో ఏర్పాటు చేయడైనది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బృంధ సభ్యులందరి క్షేమములు అడిగి తెలుసుకొనిరి. మరియు జల్సా కార్యక్రమాలను గూర్చి చర్చించిరి.

ఒక మహిళ తనను ఇలా పరిచయం చేసుకొనెను: నేను రెండవ సారి జల్సాలో పాల్గొన్నాను. మేమందరము జల్సాలో పాల్గొన్నందుకు మాకు ఎంతో ఆనందముగా ఉంది. జల్సా ఏర్పాట్లన్నియు చాలా భాగున్నాయి. మరల వారిట్లు తెల్పిరి: మా కుటుంబములో నేను ఒక్కరినే అహ్మదియురాలిని, మిగిలిన వారు భయబ్రాంతులకు గురి అవుచున్నారు. వారు అహ్మదీయ్యత్ స్వీకరించుటకు అల్లాహ్ అవకాశం కల్పించవలెనని దుఆ చేయమని కోరుకుంటున్నాను. అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా సమాధానం ఇచ్చిరి. " అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!. "

మరొక మహిళ ఇలా పరిచయం చేసుకొనెను:హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారి ప్రసంగాలు మాకు ఒక నూతన విజ్ఞానాన్ని ప్రసాధించాయి. ప్రసంగాలన్నియు ఎంతో గొప్పగా గలవు. మేము ఎన్నో విషయాలను నేర్చుకున్నాము. మా విజ్ఞానం కూడ పెరిగింది.

మరొక సభ్యుడు ఇలా తెలిపెను: జల్సా సాలాన సమయంలో వర్షం కురిసింది. ఇందుకు ఏదైన ప్రత్యేకత ఉన్నదా? అని అడుగగా, హుజూర్ అన్వర్ గారు " వర్షం శుభసూచకం, కరుణామయం. వర్షం కురిసిన కూడ జల్సా ఏర్పాట్లన్నియు నిరాటకంగా కొనసాగాయి. వర్షం ఎక్కడ ఆటంకముగా మారలేదు. " మరొక సభ్యుడు అరబ్ దేశాలలో నేడు ఏర్పడిన క్లిష్ట పరిస్థితులు, వారి మధ్య అంతర్గత యుద్ధాలు, అక్కడ జరుగుతున్న విద్వాంసము గూర్చి చర్చిస్తూ, ఈ యుద్ధాలు ఏ విధముగా అంతమొందుతాయని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారు ఈ విధముగా సమాధానం ఇచ్చిరి: వాస్తవమేమనగా ఏ ఆయుధాలతో వారు యుద్ధాలు చేయుచున్నారో ఆ ఆయుధాలను వారికి దజ్జాల్ శక్తులు అమ్ముచున్నాయి. వాటికి కేవలం ధనమే లక్ష్యం. ఆయుధాలను ఎక్కడ ఉపయోగిస్తున్నారు అనే విషయం వారికి అవసరం లేదు. వారికి కేవలం ధనమును సంపాధించాలనే లక్ష్యము ఒక్కటే గలదు. అందుకే వివేకంతో ఆలోచించండని ముసల్మానులకు నచ్చజెప్పండి. వారు స్వయముగా తమ స్వహస్తాలతోనే తమను తాము నాశనం చేసుకుంటున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దజ్జాల్ శక్తుల నుండి దూరముండమని హితోపదేశం చేశారు. అందుకే ఈ కాలపు ఇమాం మరియు మసీహ్ మౌవూద్‌ను విశ్వసించినప్పుడే దజ్జాల్ మోసాల నుండి రక్షించబడుదురు. ఈ కాలపు ఇమాంను విశ్వసించనందుకే వారు దజ్జాల్ ఒడిలోకి చేరుతున్నారు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz